




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ

| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 246 | ది. 7-12-2025 | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 246 | Date : 7-12-2025 | Sunday | Pages : 8 | Rs.1/- |




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ ను రాజ్ భవన్ లో శనివారం సాయంత్రం కలిసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు -విజయవాడ, డిసెంబర్ 6 (వార్తాప్రభ) :

# పరకామణి చోరీ చిన్న దొంగతనమా? సెటిల్ చేయడానికి జగన్ ఎవరు?: సీఎం చంద్రబాబు ఫైర్

- పరకామణి చోరీపై జగన్ వ్యాఖ్యలు భక్తుల మనోభావాలను దెబ్బతీశాయన్న చంద్రబాబు
- బాబాయి హత్య తరహాలోనే దేవుడి సొమ్ముతో సెటిల్మెంట్లా అని ఫైర్
- రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టీకరణ
- నెల్లూరులో లేడీ డాన్లు తయారవడం ఆశ్చర్యం కలిగించిందని వ్యాఖ్యలు



**అమరావతి, డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** తిరుమల శ్రీవారి పరకామణి చోరీని 'చిన్న దొంగతనం'గా అభివర్ణిస్తూ వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలపై సీఎం చంద్రబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ వ్యాఖ్యలు శ్రీవారి భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసేలా ఉన్నాయని, జగన్‌కు దేవుడన్నా, భక్తులన్నా, ఆలయాల పవిత్రత అన్నా ఏమాత్రం లెక్కలేదని మండిపడ్డారు. శనివారం నాడు అమరావతిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో నిర్వహించిన చిట్‌చాట్‌లో చంద్రబాబు ఈ వ్యాఖ్యలు చేశారు. "బాబాయి హత్యనే సెటిల్ చేసుకుందామని చూసిన వ్యక్తి, ఇప్పుడు పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల పరకామణి చోరీని కూడా సెటిల్ చేయాలని చూడటం కంటే ఘోరం ఉంటుందా?" అని చంద్రబాబు ప్రశ్నించారు. దొంగతనం చేసిన వ్యక్తి డబ్బులు తిరిగి చెల్లించాడు కదా, తప్పేముందని జగన్ వాదించడం అనైతికమని అన్నారు. "భక్తులు ఎంతో భక్తితో సమర్పించిన కానుకలు, ముడుపులను కొట్టేసిన దొంగలతో సెటిల్మెంట్ ఏంటి? రూ.72 వేలు అనేది చిన్న మొత్తమే కావచ్చు, కానీ దేవుడి హుండీలో చోరీ చేయడం చిన్న తప్పా? దాన్ని సెటిల్ చేయడం మహాపాపం కాదా?" అని చంద్రబాబు నిలదీశారు. కోట్ల మంది భక్తుల విశ్వాసాలను దెబ్బతీసేలా మాట్లాడటం ఘోరమని, జగన్ వ్యాఖ్యలపై అన్ని వర్గాల ప్రజల్లో తీవ్ర ఆవేదన వ్యక్తమవుతోందని తెలిపారు.

**నెల్లూరులో లేడీ డాన్లు తయారవడం ఆశ్చర్యం కలిగించింది..** రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో ఎలాంటి మొహమాటాలకు తావులేదని చంద్రబాబు స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ప్రశాంతంగా ఉండే ప్రాంతాలను సైతం నేరమయం చేసిందని, నేరస్తులను పెంచి పోషించిందని ఆరోపించారు. నెల్లూరులో లేడీ డాన్లు తయారవడం ఆశ్చర్యం కలిగించిందని అన్నారు. "ప్రశాంతతకు మారుపేరైన నెల్లూరు, విజయనగరం లాంటి జిల్లాల్లో గతంలో ఎలాంటి అధికారులను ఎస్పీలుగా నియమించినా సరిపోయేది. కానీ గత ఐదేళ్ల పాలనలో అక్కడ కూడా నేరస్తులు తయారయ్యారు. నెల్లూరులో ఏకంగా లేడీ డాన్లను తయారు చేశారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి సంస్కృతిని పూర్తిగా ప్రక్షాళన చేస్తాం. నేరస్తులను ఏరివేస్తాం, రౌడీలను అణిచివేస్తాం" అని హెచ్చరించారు.

**రాజధాని పనుల్లో వేగం... విద్యారంగంలో మార్పులు..** రాజధాని అమరావతి రైతుల సమస్యలను పరిష్కరిస్తున్నామని, దీంతో నిర్మాణ పనుల్లో వేగం పెరిగిందని చంద్రబాబు తెలిపారు. ఇటీవల తాను రైతులతో నిర్వహించిన సమావేశం సత్ఫలితాలనిచ్చిందని, రెండో దశ భూ సమీకరణకు కూడా రైతులు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు, రైతులు, ప్రభుత్వం సంతోషంగా ఉంటే కొందరికి మాత్రం కడుపు మండుతోందని పరోక్షంగా విమర్శించారు. అదేవిధంగా, ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'మెగా పేరెంట్ టీచర్ మీటింగ్' ఒక బ్రాండ్‌గా మారిందని, విద్యాశాఖలో నారా లోకేశ్ తీసుకువస్తున్న సంస్కరణలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని చంద్రబాబు వివరించారు.

# గిరిజనులకు జీవనోపాధి మార్గాలు పెంచాలి

- పకడ్బందీ ప్రణాళికను అమలు చేయాలి
- గిరిజన ఉత్పత్తుల పెంపు, మార్కెటింగ్ అవసరం
- అల్లూరి సీతారామరాజు జిల్లా అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్



**విజయవాడ,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** అడవిని నమ్ముకొని బతికే గిరిజనుల జీవన ప్రమాణాలు పెరిగేలా యంత్రాంగం పనిచేయాలి. వారి ఆదాయ మార్గాలు పెంచాలి. దానికి తగినట్లుగా ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించాలని ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ అధికారులకు స్పష్టం చేశారు. అటవీ ఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్, ఎకో టూరిజం, పర్యాటకం పెంపు వంటి కీలకమైన అంశాలను ప్రాతిపదికగా తీసుకొని గిరిజన యువతలో నిరుద్యోగ సమస్య లేకుండా చేయాలన్నారు. శనివారం అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఎస్పీ అమిత్ బర్దర్ లతో ఉప ముఖ్యమంత్రి మంగళగిరి క్యాంపు కార్యాలయం నుంచి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్ లో గతంలో అల్లూరి సీతారామ రాజు జిల్లా కలెక్టర్ గా పనిచేసి, ప్రస్తుతం చిత్తూరు కలెక్టర్ గా సేవలందిస్తున్న సుమిత్ కుమార్, గతంలో అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎస్పీగా పనిచేసి ప్రస్తుతం శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీగా పని చేస్తున్న సతీష్ కుమార్ లు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అల్లూరి జిల్లా అటవీ ప్రాంతంలో గంజాయి నిర్మూలన అంశంపైనా చర్చించారు. పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "ప్రపంచం వేగంగా ముందుకు వెళుతోంది. దేశంలోనూ గణనీయమైన మార్పులు వస్తున్నాయి. దీన్ని అందిపుచ్చుకోవాలి. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లోని వారి శక్తిని, శ్రమను ఉపయోగించుకొని వారి జీవన ప్రమాణాలను పెంచాలి. అటవీ ఉత్పత్తులు, ఆర్గానిక్ ప్రొడక్ట్స్ కి ఎంతో డిమాండ్ ఉంది. కాఫీ తోటలతోపాటు అడవిలో విరివిగా దొరికే ఉత్పత్తులను సాగు చేసేలా ప్రోత్సహించాలి. మార్కెట్ డిమాండు అనుసారం అటవీ ఉత్పత్తులను విరివిగా పెంచేలా చూడాలి. నిత్యం గిరిజనులతో మమేకం కావడం, వారి ఆలోచనలను వినడం, వారికి సహాయం చేయడం మర్చిపోవద్దు. వారిలో నూతన ఉత్తేజం నింపేలా కొత్త కార్యక్రమాలతో ఎప్పటికప్పుడు ముందుకు సాగాలి. గిరిజనుల ఆదాయం పెరగాలి. వారికి అన్ని సదుపాయాలు, సౌకర్యాలు అందాలి. విభిన్న మార్గాల్లో ఎలా ఆదాయం పొందాలో యువతలో స్ఫూర్తి నింపి, వారిని ఎంటర్ ప్రెన్యూర్స్ గా తీర్చిదిద్దాలి. వారిలో ఆత్మవిశ్వాసం పెంచేలా చేయాలి. ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలను వారికి అందుబాటులోకి తీసుకురావాలి.

**ఉద్యాన పంటలకు ఉపాధి పనులకు అనుసంధానం..** ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యాన పంటలకు అనువుగా ఉంటుంది.

# రూఫ్ టాప్ సోలార్ పనులు వేగవంతం

- భూసేకరణను త్వరగా పూర్తి చేయండి
- బీసీల కోసం 21 లక్షల రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్



**అనంతపురం, డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో ఎస్సీ, ఎస్టీ గృహ వినియోగదారులకు రూఫ్ టాప్ సోలార్ సిస్టం ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశించారు. అనంతపురంలోని కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శనివారం పీఎం కుసుమ్, పీఎం సూర్యఘర్ పథకం మరియు అన్ని ఎన్ఆర్ఈడిసిఏపి ప్రాజెక్టులు, వివిధ పథకాలపై ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి, అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, నెడ్ క్యాప్ మేనేజింగ్ డైరెక్టర్ కమలాకర్ బాబు, ఎపిఎస్పిడిసిఎల్ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ & ఐటి) పి.అయూబ్ ఖాన్ తదితరులతో సమీక్షా సమావేశాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నిర్వహించారు. - ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో 7.48 లక్షల ఎస్సీ/ఎస్టీ గృహ విద్యుత్ వినియోగదారులకు వచ్చే ఏడాది మార్చిలోగా ఫీజిబిలిటీ ఉన్న గృహాలపై రెండు కిలోవాట్ల చొప్పున మొత్తం 415 మెగావాట్ల సామర్థ్యంతో రూఫ్ టాప్ సోలార్ పనులను పూర్తిచేయాలని ఆదేశించారు. సోలార్ ప్యానల్స్ ను అమర్చిన వెంటనే ఎటువంటి జాప్యం లేకుండా నెట్ మీటర్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో పీఎంకుసుమ్ పథకం కింద 610 మెగావాట్ల సామర్థ్యంతో 1.36 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు సోలార్ విద్యుత్ పనులను పూర్తి చేయాలన్నారు. ఫీడర్ సోలరైజేషన్ పథకం కింద అనంతపురం సర్కిల్ పరిధిలోని 20 ప్రాంతాల్లో 498 ఎకరాల ప్రాంగణంలో 111 మెగావాట్ల సామర్థ్యంతో సోలార్ ప్లాంట్ ల ఏర్పాటుకు సంబంధించి భూసేకరణను వేగవంతం చేయాలని అనంతపురం జిల్లా అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పీఎం సూర్యఘర్ పథకం కింద అనంతపురం జిల్లాలో 35.7 మెగావాట్ల సామర్థ్యంతో 17,870 గృహాలకు రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్ ను ఏర్పాటు చేయాలని, ఈ పనులను వచ్చే ఏడాది మార్చిలోగా పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 21 లక్షల బీసీ గృహాలకు రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్ ను అమర్చనున్నట్లు తెలిపారు. పీఎం ఈ-డ్రైవ్ పథకం కింద వెహికల్ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని కోరారు. అలాగే ప్రస్తుతం జరుగుతున్న విద్యుత్తు పంపిణీ పునర్వ్యవస్థీకరణ పథకం (ఆర్.డి.ఎస్.ఎస్) కింద పనులను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలో క్లిన్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీ, పవన విద్యుత్, సోలార్ విద్యుత్ లాంటి పర్యావరణ హిత విద్యుత్ ను ప్రోత్సహిస్తూ ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తున్నారని, ఇందుకనుగుణంగా నిర్దేశిత గడువులోగా కేటాయించిన లక్ష్యాలను పూర్తిచేయాలన్నారు.

# 6 ఖండాలు, 44 దేశాలు, 154 మంది ప్రతినిధులు

- తెలంగాణ భవిష్యత్ కు సంబంధించిన సమ్మిట్
- ఎకనమిక్ సమ్మిట్
- రాష్ట్ర ప్రయోజనాలకు ఉపయోగకరం
- డిసెంబర్ 8న 1.30 గంటలకు ప్రారంభం
- 9న సాయంత్రం 6 గంటలకు ముగింపు
- సమ్మిట్ ను ప్రారంభించనున్న గవర్నర్
- 8న 2.30 కి సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రసంగం
- మీడియా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**హైదరాబాద్,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** ఈ నెల 8, 9 తారీఖుల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో తెలంగాణ గ్లోబెల్ రైజింగ్ - 2025 సమ్మిట్ ను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. ఇది పూర్తిగా ఎకనమిక్ సమ్మిట్ అని ఆయన స్పష్టం చేశారు. 2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థను సాధించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. నీతి అయోగ్, ఐఎస్బీ - హైదరాబాద్ సలహాలు సూచనలతో విజన్ డాక్యుమెంట్ రూపొందించడం జరిగిందన్నారు. ఈనెల 8 న మధ్యాహ్నం 1:30 కు తెలంగాణ గ్లోబెల్ రైజింగ్ 2025 సమ్మిట్ ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పారంభిస్తారని ఆయన చెప్పారు. ఫ్యూచర్ సిటీలో ఈ కార్యక్రమం నిర్వహించడం అత్యంత సంతోషకరంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత రెడ్డి నాయకత్వంలోని మొత్తం కేబినెట్ అంతా కలిసి ఆలోచనలు చేసి విజన్ డాక్యుమెంట్ రూపొందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అంతర్జాయ స్థాయిలో పేరొందిన ఎకనమిస్టులు ప్రసంగిస్తారని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మొదటి రోజు 8న అభిజిత్ బెనర్జీ, ట్రంప్ డైరెక్టర్ ఆఫ్ ట్రంప్-మీడియా అండ్ టెక్నాలజీస్ గ్రూప్ నుంచి ఎరిక్ స్వేడర్, శ్రీధర్ బాబు, కర్ణాటక డిప్యూటీ సిఎం డీ కె శివ కుమార్, నోబెల్ బహుమతి గ్రహీత కైలాష్ సత్యార్థి, కిరణ్ మజుందార్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా నేను కూడా ప్రసంగిస్తానని భట్టి విక్రమార్క తెలిపారు. సమ్మిట్ ను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మధ్యాహ్నం 2.30 నిమిషాలకు కీలక ప్రసంగం చేస్తారని ఆయన చెప్పారు. గ్లోబెల్ సమ్మిట్ లో అనంతరం పలు డిపార్ట్మెంట్ లకు సంబంధించిన సెషన్స్ ఉంటాయని చెప్పారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి 4 వరకు సెషన్ లు ప్రారంభం అవుతాయి. సెషన్ అంశం కి సంబంధించిన శాఖ మంత్రి... ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీలు పాల్గొంటారు. ఈ సెషన్స్ లో ఎక్స్ పర్ట్స్ పాల్గొంటారు. 9వ తేదీ కూడా ఇలాగే సెషన్స్ ఉంటాయి. ఉదయం 9 గంటలకు కార్యక్రమాలు మొదలవుతాయి. సాయంత్రం 6 గంటలకు ముగింపు కార్యక్రమం ఉంటుంది. ముగింపు కార్యక్రమంలో ఎవరెవరు పాల్గొంటారో తరువాత తెలియజేస్తామని చెప్పారు. తెలంగాణ రైజింగ్ గ్లోబెల్ సమ్మిట్ లో 6 ఖండాల్లోని 44 దేశాల నుంచి 154 మంది ప్రతినిధులు పాల్గొంటున్నట్లు ఉప ముఖ్యమంత్రి వివరించారు. ఒక్క అమెరికా నుంచే 46 మంది ప్రతినిధులు ఈ సమ్మిట్ లో పాల్గొంటున్నట్లు భట్టి విక్రమార్క వివరించారు. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలను ఈ కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నామన్నారు. స్వయంగా అధికారులే వెళ్లి వారిని ఆహ్వానించడం జరుగుతుందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నేను, సహచర మంత్రులు అందరం స్వయంగా వెళ్లి ముఖ్యులను ఆహ్వానించడం జరిగిందని భట్టి విక్రమార్క అన్నారు.


**IN THE COURT OF THE HON'BLE II ADDL CIVIL JUDGE (SENIOR DIVISION) AT VIJAYAWADA**

I.P. No.44/2025

Between :

**Mohammad Asadullah Shariff**

--------Petitioner

And

**1) Golukonda Durgambika**
**2) Potala Samson**

--------Respondents

To:
1) Golukonda Durgambika
W/o. G. Satish,
Aged about 39 Years,
R/o D.No.18-11-25/2,
Khuddus Nagar,
Kedareswaraopet,
Vijayawada

--------Respondent No.1

శ్రీ మొహమ్మద్ అసదుల్లా షరీఫ్ గారు, పై నెం. I.P.44/2025 పిటీషన్ ను Golukonda Durgambika & Another పైన దాఖలు చేసి ఉన్నారు. Respondent No.1 అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియచేయుటకు శ్రీ కోర్టు వారు కేసును 22-12-2025 తేదీకి వాయిదా వేసియున్నారు. కావున ది.22-12-2025 తేదీన ఉదయం 10.30 నిముషములకు సదరు పై కోర్టు యందు Respondent No.1, అయిన మీరు కానీ లేక మీ తరపున న్యాయవాది ద్వారా కానీ హాజరై మీకు గల అక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల సదరు పిటీషన్ ను మీ పరోక్షమునందు తీర్మానించగలరు. అని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

**వాయిదా తేదీ : 22-12-2025**
**(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)**

**Chanumolu Jagadeesh**
Advocate
D.No.29-14-24, 1st Floor
Opp : I.V. Palace, Prakasam Road, Governorpet,
Vijayawada-2
Mobile : 9866682222



**దస్తావేజు పోయినది**

ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ రూరల్, గొల్లపూడి గ్రామం, ఇంటి నెం.4-113 కాపురస్తుడు వల్లమూడి (లేటు) వెంకటరామయ్య గారి కుమారుడు వల్లమూడి వెంకటరావు అనే నేను దరిశి వీరభద్రరావు గారి పేరిట ఇబ్రహీంపట్నం సబ్‌రిజిస్ట్రారు ఆఫీసులో రిజిస్ట్రీ కాబడిన ఒరిజినల్ లింకు దస్తావేజు నెం.336/1992రు మరికొన్ని దస్తావేజులను తీసుకొని, ది.22-11-2025వ తేదీన గొల్లపూడిలోని వన్‌సెంటర్‌కు జిరాక్సు తీయించుకొనుటకు వెళ్లు సందర్భంలో మార్గమధ్యంలో నెం.336/1992 ఒరిజినల్ దస్తావేజు జారి పడిపోయినది. వెంటనే పరిసర ప్రాంతములో వెతకగా ఎక్కడా కనవడలేదు. కావున ఎవరికైనా దస్తావేజు కనవడిన యెడల నాకు తెలియపరచినచో తగిన పారితోషికం అందజేయబడును. వాటిని ఎవ్వరైనా దుర్వినియోగవరచినచో చట్టప్రకారం చర్యలు తీసుకొందునని, సదరు దస్తావేజును ఎవరికినీ తాకట్టు పెట్టుట గానీ, అన్యాక్రాంతములు చేయుటగానీ జరిగియుండలేదని యిందుమూలముగా తెలియజేయుచున్నాను.

సెల్ నెం.9399986467


# ఇండిగో సంక్షోభంతో ఆకాశాన్నంటిన విమాన ఛార్జీలు

**న్యూఢిల్లీ ,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగోలో తలెత్తిన కార్యాచరణ సంక్షోభం కారణంగా దేశీయ విమాన ప్రయాణ ఛార్జీలు అమాంతం పెరిగిపోయాయి. ఈ నేపథ్యంలో ప్రయాణికులపై భారం పడకుండా చూసేందుకు ఎయిరిండియా, కేంద్ర ప్రభుత్వం రంగంలోకి దిగాయి. విమాన టికెట్ ధరలపై పరిమితులు విధిస్తూ కీలక నిర్ణయాలు తీసుకున్నాయి. ఇండిగో సమస్యల వల్ల డిమాండ్-సప్లై మధ్య ఏర్పడిన అంతరాన్ని ఆసరాగా చేసుకుని టికెట్ ధరలు విపరీతంగా పెరగడంతో, ఎయిరిండియా, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చాయి. డిసెంబర్ 4 నుంచే దేశీయ నాన్-స్టాప్ విమానాల్లో ఎకానమీ క్లాస్ టికెట్ ధరలపై గరిష్ఠ పరిమితిని విధించినట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపాయి. సాధారణంగా రెవిన్యూ మేనేజ్‌మెంట్ వ్యవస్థలు డిమాండ్‌కు అనుగుణంగా ధరలను పెంచుతాయని, కానీ ప్రస్తుత పరిస్థితుల్లో అలా జరగకుండా నివారించేందుకే ఈ చర్యలు తీసుకున్నామని ఎయిర్ ఇండియా ప్రతినిధి వివరించారు. అయితే, థర్డ్-పార్టీ ప్లాట్‌ఫామ్‌లలో కనిపించే వన్-స్టాప్ లేదా టూ-స్టాప్ విమానాలు, అలాగే ఎకానమీతో పాటు ప్రీమియం ఎకానమీ లేదా బిజినెస్ క్లాస్ కలిపి బుక్ చేసే ప్రయాణాలపై పరిమితులు విధించడం సాంకేతికంగా సాధ్యం కాదని ఎయిరిండియా సంస్థ స్పష్టం చేసింది. అయినప్పటికీ, అలాంటి ప్లాట్‌ఫామ్‌లతో మాట్లాడి ధరలను అదుపులో ఉంచేందుకు ప్రయత్నిస్తున్నామనీ పేర్కొంది.

# చెట్లు నరికివేత పై పాఠశాలలో విచారణ

- ఉపాధ్యాయుల స్టేట్ మెంట్ రికార్డు చేసిన నందిగామ డీవైఈవో శ్యామ్ సుందర రావు

## "వార్తాప్రభ" ఎఫెక్ట్



**ఇబ్రహీంపట్నం,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** కొండపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో చెట్లు నరికివేతపై విద్యాశాఖ అధికారులు విచారణ చేపట్టారు. స్కూల్ లో వృక్షాల మరణకాండ నరికివేత శీర్షికన ఈ నెల 4న వార్తా ప్రభ లో ప్రత్యేక కథనం ప్రచురితమైంది. స్పందించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్బారావు విచారణకు ఆదేశించారు. శనివారం పాఠశాలకు విచ్చేసిన నందిగామ డీవైఈవో శ్యామ్ సుందర రావు చెట్లు నరికివేతపై ఉపాధ్యాయులను విచారించారు. ఉపాధ్యాయులు వారివారి అభిప్రాయాలను తెలిపారు. అధికారులు స్టేట్ మెంట్ రికార్డు చేశారు. చెట్లు నరికివేత విషయం తమకు తెలియదని, ఇందులో తమకు సంబంధం లేదని ఉపాధ్యాయులు పేర్కొన్నట్లు తెలిసింది. ప్రధానోపాధ్యాయుడు నారాయణ నుంచి వివరణ తీసుకున్నారు. పాఠశాల నిర్వహణ కమిటీ (ఎస్ఎంసీ) చైర్మన్ అందుబాటులో లేకపోవడంతో ఆయన స్టేట్ మెంట్ కూడా తీసుకుని తమకు పంపాలని డీవైఈవో కోరారు. పూర్తి స్థాయి విచారణ నివేదికను జిల్లా కలెక్టర్, డీఈవోలకు అందిస్తామని, వారి ఆదేశాల మేరకు చర్యలు ఉంటాయని డీవైఈవో శ్యామ్ సుందర రావు తెలిపారు.

# కొండపల్లి పట్టణ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తాం

-మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు



**ఇబ్రహీంపట్నం,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** కొండపల్లి పట్టణ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామని మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు అన్నారు. పట్టణంలోని ఒకటో వార్డు శాంతి నగర్, ఇందిరమ్మ కాలనీ, గాంధీ నగర్, మోహనరావు నగర్ లో శనివారం పర్యటించారు. స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అంగన్ వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. పిల్లలు, గర్భిణులకు అందించే పౌష్టికాహారం గురించి అడిగి తెలుసుకున్నారు. ఏబీఎం పేట శ్మశానవాటికను పరిశీలించి అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఇకపై ప్రతిరోజు రెండు వార్డుల్లో పర్యటించి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# పోలిమెట్లలో స్కూలు విద్యార్థులకు బ్యాగులు పంపిణీ



**గుడ్లవల్లేరు,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** గుడివాడ నియోజకవర్గం గుడ్లవల్లేరు మండలంలోని పోలిమెట్ల గ్రామం పాఠశాల విద్యార్థులకు అట్లూరి శ్రీరామ చంద్ర ప్రసాద్ 10 వేల రుపాయలు విలువ గల స్కూల్ బ్యాగ్ లు సొంత ఖర్చుతో అందజేశారు. ప్రస్తుతం ఆయన గ్రామానికి చెందిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం త్రిసభ్య కమిటీ అధ్యక్షునిగా పనిచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలపేరెంట్స్ కమిటీ చైర్మన్ తో పాటు ఉపాధ్యాయులు కూడా పాల్గొన్నారు

# మల్లవోలు లో చిన్నారులపై లైంగిక దాడులు-నివారణ

● పాల్గొన్న డి ఎం అండ్ హెచ్ వో




**పెడన ,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** చిన్నారులపై లైంగిక దాడులు-నివారణ అంశంపై కృష్ణాజిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డా.యుగంధర్ ఆర్బీఎస్కేఅధికారిణి డా. హిమబిందు ఆధ్వర్యంలో అవగాహన సదస్సును గూడూరు మండలం మల్లవోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద శనివారం ఏర్పాటు చేసారు ఈ అవగాహన కార్యక్రమం లో గూడూరు మండల పరిధిలోని వుమెన్ అండ్ చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులు పోలీస్ డిపార్ట్మెంట్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఐసిడిఎస్ సిడిపీఓ కె గ్లోరీ సూపర్ వైజర్ జన్ను రేవతి అంగన్వాడీ టీచర్స్ హెల్త్ డిపార్ట్మెంట్ ఎ ఎన్ ఎమ్ ఆశా వర్కర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెంషన్ చైల్డ్ సైకాలాజిస్టు రత్న కుమారి మాట్లాడుతూ చిన్నారులపై ఏ విధంగా లైంగిక దాడులు జరుగుతున్నాయో వాటిని అరికట్టుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్గించారు. ఈ కార్యక్రమంలో మల్లవోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డా. తరుణ్ శంకర్ ఎమ్ ఈ వో కృష్ణాజిల్లా మానసిక ఆరోగ్య ఆర్బీఎస్కే కార్యక్రమ సోషల్ వర్కర్స్ అనంత్ జోషి కుమారి సైకాలజిస్ట్ సుబ్రహ్మణ్యం ఇతర ఆర్బీఎస్కేసిబ్బంది పాల్గొన్నారు.

# వైసిపి కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి



**పెడన,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** పెడన పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. అట్టడుగు వర్గాల భాగ్య విధాత యావత్ జాతి నిత్య స్ఫూర్తి ప్రధాన భారత రత్న డాక్టర్ బి.ఆర్ వైసిపి నియోజకవర్గం ఇంచార్జ్ అని ఉప్పాల రాము అన్నారు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించిన రాము ఇతర వైసీపీ నాయకులు బలహీన వర్గాల వారికి అంబేద్కర్ చేసిన సేవలను గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో దావు భైరవలింగం స్వామి కటకం ప్రసాద్ బందారు మల్లి గరికపాటి రామానాయుడు గరికిముక్కు చంద్రబాబు పిచ్చిక సతీష్ పెడన నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# బహుజన దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం



**విస్సన్నపేట,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** స్థానిక అంబేద్కర్ సెంటర్ లో బహుజన దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో భారతరత్న రాజ్యాగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలదండలు వేసి చైర్మన్ మొత్తం శెట్టి శ్రీనివాసరావు, కార్యదర్శి కొండ రాజకుమార్ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. గొర్రెలాజర్, పి లక్ష్మయ్య, ధనరాజ్ వార్డు మెంబర్లు పిల్లి రాజేష్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణమిస్ యూనియన్ ప్రాజెక్ట్ కామధేను ఆవరణలో సెమీ క్రిస్మస్ వేడుకలు



**హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** కృష్ణా మిల్క్ యూనియన్ ప్రాజెక్ట్ కామధేను, వీరవల్లి ఫ్యాక్టరీ ఆవరణలో, కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేయటం జరిగింది. ఈ సెమీ క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని పాస్టర్ రాజేష్ ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ పాడి రైతులకు, వినియోగదారులకు మరియు సమితి సిబ్బందికి శాంతి, సుఖ సంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సమితి మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వరబాబు, అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అసమానతలు లేని సమాజం కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి

● అంబేద్కర్ బోధనలు భారత ప్రజాస్వామ్యపు పునాది ● బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి

● రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

**ముమ్మిడివరం, డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** సమాజంలో అణగారిన వర్గాలకు ఆత్మగౌరవం ఇచ్చిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని,అయన బోధనలు భారత ప్రజాస్వామ్యపు పునాదనీ విద్యా హక్కు, మహిళా సాధికారత, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి భారతీయునికి దిశా నిర్దేశమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భాన్ని పురస్కరించుకుని ముమ్మిడివరంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు అలంకరించి పుష్పగుచ్చాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చూపిన మార్గంలో నడవడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అన్నారు. అంబేద్కర్ చేసిన మహత్తర సేవలను స్ఫూర్తిగా తీసుకుని సామాజిక న్యాయం, సమానత్వం, విద్య, రాజ్యాంగ పరిరక్షణపై అంకితభావంతో పని చేయాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అంబేద్కర్ బోధనలు భారత ప్రజా స్వామ్యపు పునాది. విద్యా హక్కు, మహిళా సాధికా రత, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి భారతీయుడి జీవితానికి దిశా నిర్దేశమన్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా, సమానత్వం కోసం పోరాడిన యుగ పురుషుడని కీర్తించారు.



రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ పీఠికలో సమాజంలో కుల వివక్షతను తొలగించి సామాజిక ప్రజాస్వామ్యం సాధించాలని, న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సోదర భావం ఆశయాలు కార్యాచరణలో పెట్టాలని పోరాటం చేశారన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు నేటి యువత స్ఫూర్తి ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చి ల్లి వివేకానంద, గుత్తుల సాయి, తాడి నరసింహారావు, చిల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పెడన మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు రగ్గులు పంపిణీ

**పెడన,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** పెడన మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పెడన పురపాలక సంఘ పారిశుద్ధ్య కార్మికులకు శ్రీ బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శనివారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కృష్ణాజిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారిణి ఎస్ సరళ కుమారి ముఖ్య అతిథిగా విచ్చేసి పారిశుద్ధ్య కార్మికులకు రగ్గులు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల యొక్క సేవలు వెలకట్టలేనివని మన పరిసరాలను ప్రతిరోజు శుభ్రంగా అందంగా తయారుచేసి మనమందరం ఆరోగ్యంగా జీవించడానికి వారు చేస్తున్న కృషి బహుదా ప్రశంసనీయమైనవని వారి వారి ఆరోగ్యాలు చూసుకుంటూ మంచి సేవలు చేసి మంచి పేరు తెచ్చుకోవాలి ఆకాంక్షించారు. ఈనాటి సభకు అధ్యక్షత వహించినకళాశాల ప్రిన్సిపాల్ కే సి ఎస్ వి రామారావు మాట్లాడుతూ కరోనా సమయంలో వారు చేసిన సేవలు ఎంతో విలువైనది ప్రజలను దైవంగా భావించి వారు ఎంతో ఉన్నతమైన సేవలు అందించారని అందుకు వారికి ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన మానవతా పెడన శాఖ ఛైర్మన్ అనుకొండ గౌరీ ప్రసాద్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే అవుతుందని వారు పనిచేస్తేనే ప్రజలు ధైర్యంగా జీవించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సభలో మానవతా అధ్యక్షులు పేరిశెట్టి నాగ రవి మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎంతో విలువైనవని విద్యార్థులు వీరిసేవలు



తెలుసుకోవాలని పారిశుద్ధ్య కార్మికులను గౌరవించడం నేర్చుకోవాలని తెలియజేస్తూ ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తూ వారికి చలికాలంలో కొంతైనా చేయూత నివ్వాలనేసంకల్పంతో రగ్గుల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఈకార్యక్రమానికి సహాయసహకారాలు అందించిన మా మిత్రులు డాక్టర్ ప్రసాద్ సంకా శ్రీనివాస్ రంగా కె సి ఎస్ వి రామారావు రూప నాగశ్రీ బోనగిరి సత్యనారాయణ వారికి హృదయ పూర్వక అభినంనలు తెలియజేసారు. ఈకార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ హరికిశోర్ శానిటరీమేస్త్రీలు అధ్యాపకులు కె వి నాగేశ్వరరావు సైదా నిరంజనరావు శ్రీనుబాబు వెంకన్న రూపానాగశ్రీ రాజ్యలక్ష్మి గంగాధర్ గిరి విజయ్ ఉదయభాస్కర్ రాజ్యలక్ష్మి మధులత దుర్గ అనిత కార్యాలయం సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# మునిపెడ లో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు..

**కృత్తివెన్ను,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు శనివారం కృత్తివెన్ను మండలం మునిపెడ గ్రామంలో ఘనంగా నిర్వహించరు కృత్తివెన్ను మండలం జై భీమ్ ఆర్మీ కమిటీ ఉపాధ్యక్షుడు ఈదా జాన్ కిషోర్ ముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం విచ్చేసిన వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ అందరికీ సమాన విద్య ఆరోగ్యం ఉపాధి రక్షణ నివాసం భావ ప్రకటనకు సమ న్యాయం రాజ్యాంగంలో పొందుపరిచిన భారత పిత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. సమ సమాజనిర్మాణంలో బాబాసాహెబ్ ను ప్రపంచ దేశాలు మరియు ఐక్యరాజ్య సమితి "సింబల్ ఆఫ్ నాలెడ్జ్"గా గుర్తించారని తెలిపారు. మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిలకపాటి గిద్యోను ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు వాసుపల్లి



ఆంజనేయులు కొనాల మేషక్ రాజు దోనె సుధీర్ జే వీ ఆర్ తదితరులు పాల్గొన్న ఈ వర్ధంతి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, అంగన్వాడీ సిబ్బంది మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**వైసీపీ శ్రేణుల అధ్వర్యంలో లక్ష్మీపురం లో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు..** అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా కృత్తివెన్ను మండలం లక్ష్మీపురం ఎస్సీ కాలనీలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన కృత్తివెన్ను మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జడ్పీటీసీ మైల రత్న కుమారి కన్వీనర్ జల్ల భూపతి కొక్కిలగడ్డ బాపూజీ రాజు మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభిమానులు ఆ గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గన్నవరం ప్రభుత్వ వైద్యశాలకు మహర్దశ

● యార్లగడ్డ కృషితో కోల్ ఇండియా రూ.2.36 కోట్లు నిధులు మంజూరు

**గన్నవరం,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** పేద ప్రజలకు ఉపయోగపడే గన్నవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధికి వివిధ సంస్థల నుంచి నిధులు సమీకరించడంలో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ కృషి ఫలించింది. గన్నవరం ప్రాంత పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచితం గా నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు గాను ఈ వైద్యశాలకు నిధులు తెచ్చి పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే వెంకట్రావ్ భావించారు. ఎమ్మెల్యే పదవి చేపట్టినప్పటిన వెంటనే ఈ వైద్యశాల అభివృద్ధికి నిధుల కోసం వైద్య ఆరోగ్యశాఖను సంప్రదించగా నిధుల కొరత ఉందని ప్రతిపాదనలు పంపిస్తే ప్రాధాన్యతా క్రమంలో నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ ప్రక్రియ వల్ల జాప్యం జరుగుతుందని భావించిన యార్లగడ్డ వివిధ కార్పొరేట్ సంస్థలతో సంప్రదింపులు జరిపి సిఎస్ఆర్ నిధులు తెచ్చేందుకు ప్రయత్నాలు చేశారు. ఆయన చేసిన ప్రయత్నాలు ఎట్టకేలకు కొలిక్కి వచ్చాయి. ఈ మేరకు కోల్ ఇండియా సంస్థ చైర్మన్ పోలవరపు ప్రసాద్ ను కలిసి సిఎస్ఆర్ ఫండ్స్ నుంచి వైద్యశాల అభివృద్ధికి నిధులు ఇవ్వాలని కోరారు. యార్లగడ్డ విజ్ఞప్తి మేరకు స్పందించిన ప్రసాద్ పదవీవిరమణకు రెండు రోజుల ముందు .2.25 కోట్ల నిధులను గన్నవరం సామాజిక వైద్యశాల అభివృద్ధికి కోల్ ఇండియా సిఎస్ఆర్ నిధులను మంజూరు చేశారు. ఈ నిధులతో గన్నవరం సామాజిక వైద్యశాలలో కొత్తగా నాలుగు ఓపి రూములు నిర్మాణానికి రూ.60 లక్షలు, రక్త నిల్వ గది రూ.15 లక్షలు, ఆఫీసు రూమ్ రూ. 12 లక్షలు, ఎమర్జెన్సీ రూమ్ రూ.15 లక్షలు, బయో మెడికల్ వేస్ట్ రూమ్ రూ.10 లక్షలు, పోస్టుమార్టం గది రూ. 6 లక్షలు, ఎన్బిఎస్యు రూ.12 లక్షలు, సిపాప్ ఫర్ న్యూ బోర్న్ రూ.2.91 లక్షలు, ప్లంబింగ్ పనులకు రూ. 5లక్షలు, రూ.7 లక్షల ఖర్చుతో విద్యుదీకరణ పనులుతోపాటు అధునాతన డెంటల్ చైర్ రూ.3 లక్షలు, అల్ట్రాసౌండ్ మిషన్, స్టాఫ్ నర్స్, హెడ్ నర్స్, డ్యూటీ డాక్టర్స్, ఫిజియోథెరపీ, లేబర్ తదితర గదుల నిర్మాణం, వైద్యచికిత్సలకు అవసరమైన అదునాతన వైద్య పరికరాల ఏర్పాటుకు ఈ రూ. 2.25 కోట్ల నిధులను వెచ్చించనున్నారు. త్వరలో టెండర్లు పిలిచి పనులు



ప్రారంభించానున్నారు. తన విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి వైద్యశాలకు నిధులు మంజూరు చేసిన చైర్మన్ పోలవరపు ప్రసాద్ కు ఈ సందర్భంగా యార్లగడ్డ ధన్యవాదాలు తెలిపారు. ఇదిలా ఉండగా గన్నవరంలోని హెచ్ సి ఎల్ సంస్థ సిఎస్ఆర్ నిధులను గత ప్రభుత్వ హయాంలో మచిలీపట్నం, గుడివాడ నియోజకవర్గాలకు కేటాయించగా ఎమ్మెల్యే పదవి చేపట్టిన వెంటనే వెంకటరావు హెచ్సీఎల్ సంస్థ యాజమాన్యంతో సంప్రదింపులు జరిపి గన్నవరం ప్రభుత్వ వైద్యశాలలో వసతుల కల్పనకు నిధులు కేటాయించాలని కోరారు. యార్లగడ్డ విజ్ఞప్తి మేరకు స్పందించిన హెచ్సీఎల్ సంస్థ రూ.17.25 లక్షలు నిధులను ఈ వైద్యశాల అభివృద్ధికి మంజూరు చేసింది. ఈ నిధులు రూ. 1.36 లక్షలతో థైరాయిడ్ పరీక్ష యంత్రం, రూ. 6.46 లక్షలతో జనరేటర్, రూ. 2.51లక్షల ఖర్చుతో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేసారు. వీటితోపాటు శిధిలావస్థకు చేరిన వైద్యశాల ప్రహరీ గోడ ఎంట్రన్స్ గేటు పునర్నిర్మాణ పనులకు యార్లగడ్డ ఆదేశాల మేరకు మండల పరిషత్, గ్రామపంచాయతీ రూ. 30 లక్షల కేటాయించగా ఈ పనులు దాదాపు పూర్తికావచ్చాయి. ఎన్నో ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురైన గన్నవరం వైద్యశాలకు ఎమ్మెల్యే యార్లగడ్డ ప్రత్యేక శ్రద్దతో అధునాతన వసతులు సమకూరుతున్నాయి.

# డా బిఆర్ అంబేద్కర్ కి ఘన నివాళులు

**విజయవాడ,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** ప్రపంచ మేధావి, భారతరత్న, భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని రవాణాశాఖ ఉద్యోగులు ఘనంగా నిర్వహించారు. స్థానిక బందరు రోడ్డు లోని ఉపరవాణా కమిషనర్ కార్యాలయంలోని డా,, బిఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి 69వ వర్ధంతి సందర్భంగా ఏపీ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతిను



నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ డా,, బిఆర్ అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఏపీ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు జె.రామ్ కుమార్, ఆర్. ప్రవీణ్ సంఘ సభ్యులు, రవాణాశాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రివర్యులు కొలుసు పార్థసారథి



**విస్సన్నపేట,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని కలగర లక్ష్మీపురం సరిహద్దు కరుణాపురం గ్రామంలో గృహ నిర్మాణ శాఖ సమాచార శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహణండాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహంను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ ఆర్గానిక్ ప్రొడక్ట్ సర్టిఫికేషన్ అథారిటీ చైర్మన్ శావల దేవదత్, ఎన్నారై వల్లభనేని గిరిబాబు, కూటమి సభ్యులు పాల్గొన్నారు.

# నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన సహకార సంఘాల ఉద్యోగులు




**పెడన,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగులు తమ నిరసనలను శనివారం నుంచి ప్రారంభించారు. దీర్ఘకాలికంగా కొనసాగుతున్న తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ వీరు నెల రోజుల ఉద్యమ బాటను పట్టారు. ఇందులో భాగంగా తొలి రోజునల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. చిత్తశుద్ధితో రైతులకు సేవలు అందిస్తున్న తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సహకార సంఘాల ఉద్యోగుల కృష్ణాజిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యార్లగడ్డ రామ్మోహన్ రావు డిమాండ్ చేసారు. కృష్ణా జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ పెడన బ్రాంచ్ పరిధిలోని అన్ని సంఘాలలో కూడా ఉద్యోగులు తమ నిరసనను వ్యక్తం చేశారు.

# మాతా కరుణించు పైడమ్మ అమ్మవారికి భక్తులు నీరాజనం



**పెడన,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** గత మూడు రోజులుగా జరుగుతున్న గ్రామదేవత శ్రీ పైడమ్మ అమ్మవారి సంబరాలుభక్తి శ్రద్దలతో సాగుతున్నాయి. ఈ సంబరాలు జిల్లాలోనే ప్రాధాన్యతను సంతరించుకు న్నాయి. ఇప్పటికే కాపుల బజారు నుంచి సిడి బండ్లు ఏర్పాటుచేసారు. అలాగే మరో రోజు దక్షిణ తెలుగు పాలెం బండ్లు సందడి చేయనున్నాయి. 11 రోజులపాటు జరుగునున్న ఈ సంబరాలలో సిడి బండ్లు అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చూస్తున్నా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ ఈవో జీవీ కృష్ణారావు తెలిపారు. ఆలయ ధర్మకర్తలు పర్యవేక్షిస్తున్నారు. ఇలా ఉండగా అమ్మవారిని మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగకుమారి ప్రసాద్ సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు

# గ్రామపంచాయతీ భవన శంకుస్థాపన కార్యక్రమంలో తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు



**విస్సన్నపేట,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని చంద్రుపట్ల కొర్ర తండా నందు గ్రామపంచాయతీ శంకుస్థాపన కార్యక్రమంలో తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు పాల్గొన్నారు, పూజలు నిర్వహించి శిలాఫలకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలతో పాటు టిడిపి నాయకులు బాలు మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి ఎంపీడీవో చిన్న రాట్నాలు, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ వాసం మునియ, డి ఈ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# ఐ.ఎన్.టి.ఎస్.ఓ. లెవెల్ - 1 పరీక్షలో భీమడోలు శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ..



**భీమడోలు,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** స్థానిక భీమడోలు గ్రామంలో గల శ్రీ చైతన్య పాఠశాలలో ప్రతి సంవత్సరం నిర్వహించే ఐ ఎన్ టి ఎస్ ఓ లెవెల్ - 1 పోటీ పరీక్షలలో 230 మంది పాల్గొనగా 155 మంది లెవెల్ - 2 కి అర్హత సాధించారు. ఈ విషయాన్ని తెలియజేయడం చాలా గర్వంగా ఉందని పాఠశాల ప్రిన్సిపాల్ సోహిని అన్నారు ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యాసంస్థల రీజినల్ ఇంచార్జీ ఉదయ్ భాస్కర్ మాట్లాడుతూ పిల్లల్లో కృషి , పట్టుదల, ప్రోత్సాహం కలిగించే వినూత్న ప్రణాళికల వల్లే మా విద్యార్థులు ఇలాంటి విజయాలు సాధించగలుగుతున్నారని కొనియాడారు . కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సోహిని, ఏవో ముకేష్,డీ.న్. సత్యనారాయణ, పాల్గొన్నారు.

# పోలీసు వ్యవస్థకు వెన్నుముక హెూమ్ గార్డ్స్!!

**ప్రజా రక్షణలో వారి సేవలు అనిర్వచనం**
**రామగుండం సీపీ అంబర్ కిషోర్**



**పెద్దపల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 6 (వార్తాప్రభ ప్రతినిధి)**పోలీసు వ్యవస్థకు వెన్నుముక హెూమ్ గార్డ్స్ అని రామగుండం సీపీ అంబర్ కిషోర్ అన్నారు. ఈ మేరకు శనివారం రామగుండం పోలీస్ కమిషనరేట్ పరేడ్ గ్రౌండులో హెూంగార్డ్స్ రైజింగ్ డే వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు సీపీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజా రక్షణలో వారి సేవలు అనిర్వచనం అని ప్రశంసించారు. పోలీస్ శాఖలో ఒక భాగమై పోలీసులతో సమానంగా నిరంతరం విధులు నిర్వర్తిస్తూ హెూంగార్డులు అందిస్తున్న సేవలు అమోఘమని అన్నారు.

# ప్రజల భద్రతే పోలీసుల లక్ష్యం!!

- మాదకద్రవ్యాలను అరికట్టడానికి తనిఖీలు
- గోదావరిఖని వన్ టౌన్ ఎస్.హెచ్.ఓ. ఇంద్రసేనారెడ్డి



**పెద్దపల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 6 (వార్తాప్రభ ప్రతినిధి)** ప్రజల భద్రతే పోలీసుల లక్ష్యం అని గోదావరిఖని వన్ టౌన్ ఎస్.హెచ్.ఓ. ఇంద్రసేనారెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం డాగ్ స్క్వాడ్ తో గోదావరిఖని పట్టణంలోని అన్ని షాపులు, హెూటల్ లు, ఆర్టీసీ బస్టాండ్ ఏరియా పరిసరాల్లో తనిఖీలు నిర్వహించారు వన్ టౌన్ పోలీసులు. మాదకద్రవ్యాలను అరికట్టడానికి తనిఖీలు నిర్వహించామని అన్నారు సీఐ.

# అంబేద్కర్ సూర్తిని స్మరించుకుందాం

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళు లర్పించిన కార్పొరేటర్ "రాగం"**



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 6 (వార్తాప్రభ):**రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శేరిలింగంపల్లి డివిజన్ లోగల రాజీవ్ గృహకల్ప సెంటర్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి పునాది వేసి,సమాజానికి అనేక హక్కులను అందించిన అంబేద్కర్ సూర్తేని స్మరించుకున్నారు .జోహార్ అంబేద్కర్,కొనసాగిస్తాం అంబేద్కర్ ఆశయాలను అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ శ్రీకళ,జయ,హరి,కుమారి,కళ్యాణి,దేవి,నరసింహ రావు,రెడ్డి, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వేసిన బాటలో యువత నడవాలి.

**బిజెపి నేత గుండె గణేష్ ముదిరాజ్ పిలుపు**



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 6 (వార్తాప్రభ):**అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని ముక్త గ్రామ కమిటీ సభ్యులు,వివిధ కాలని వాసులు అన్నారు. గంగారం నర్సింగ్ రావు ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందరరేగా మియాపూర్ డివిజన్ లోని మక్త మహబూబ్ పేట్ గ్రామం లోని అంబేద్కర్ విగ్రహానికి బిజెపి నాయకుడు గుండె గణేష్ ముదిరాజ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.సర్వ మత సమ్మేళనానికి,పౌరుల హక్కులు, సమానత్వం కోసం కృషి చేసిన మహానుభావుడు అంబేద్కర్ అని కొనియాడారు.రాజ్యాంగ నిర్మాత చూపిన బాటలో యువత నడవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కే ప్రభాకర్ డి ప్రభాకర్ పీ.రాజేష్ గౌడ్,పి.నర్సింగ్ రావు,గంగారం మల్లేష్,గంగారం సీతయ్య జాజేరావు,శీను,రాము,గుండె రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

- బహుజనులకు రాజ్యాధికం దక్కేవరకు పోరాడుతాం
- జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కొత్తగూడెం: బహుజనులకు రాజ్యాధికారం దక్కేవరకు పోరాడుతామని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జెబి పీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు.శనివారం పార్టీ కార్యాలయం వద్ద జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు ఆధ్వర్యంలో జరిగిన అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కామేష్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈసందరరేగా ఆయన మాట్లాడుతూ సమసమాజ స్థాపకుడు,బహుజన వర్గాల ఆశాజ్యోతి,భారత రాజ్యాంగ నిర్మాత,అంబేద్కర్ గొప్ప ఆర్థికవేత్త,న్యాయకోవిదుడని అంటరానితనం,కుల వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసిన మహెూన్నతమైన వ్యక్తి అని కొనియాడారు.భారత రాజ్యాంగానికి ముందు మనువాద సమాజంలో స్వేఛగా మంచినీళ్లు కూడా తాగే పరిస్థితి లేని,మనుషులుగా గుర్తింపు లేని వర్గాల ప్రజలను రాజ్యాధికారం వైపు నడిపించడం కోసం,ఉన్నతమైన పదవులలో ఉంచడం కోసం తాను నిలువునా కొవ్వొత్తిలా కరుగుతూ అణగారిన వర్గాల వారిని అధికారంలో ఉంచడం కోసం ఓటు హక్కును సాధించి మన విలువను పెంచిన మహా దేవుడు అన్నారు.ఆయన రచించిన భారత రాజ్యాంగం ఈదేశ ప్రజలకు రక్షక కవచమని,రాజ్యాంగ



పరిరక్షణ మన అందరి బాధ్యత అని ఆయన జీవితం మనందరికీ సూర్తిదాయకమన్నారు.ఆయన ఆశయాలు సాధించడం,ఆయన ఆలోచన విధానాన్ని అందరికీ తెలియజేయడం ద్వారా సమాజంలో మార్పును తేవడం మన కర్తవ్యమన్నారు.నేటి యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మాలోతు వీరు నాయక్,కొత్తగూడెం అసెంబ్లీ అధ్యక్షులు నాగుల రవికుమార్,వినయ్,గజ్జెల శంకర్ తదితరులు పాల్గొన్నారు

# సుజాత నగర్ లో అంబేద్కర్ 69వ వర్ధంతి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సుజాతనగర్ మండల కేంద్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ నగర్ వాసుల ఆధ్వర్యంలో అంబేద్కర్ 69వ వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు, అంబేద్కర్ విగ్రహానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించి విగ్రహ ఏర్పాటు మూడవ వార్షికోత్సవ సభ నిర్వహించారు ఈ సభ ప్రముఖ అంబేద్కర్ వాది వేల్పుల భాస్కర్ ఆధ్వర్యంలో పాల్గొన్న వివిధ రాజకీయ పార్టీల నాయకులు అంబేద్కర్ వాదులు మాట్లాడుతూ ఈ దేశ సమస్త జీవరాశికి సమాన హక్కులు తను రాసిన రాజ్యాంగం ద్వారా అందించిన మహానుభావుడు అంబేద్కర్ అని, ఆయన బహుజనుల కోసం దళితుల కోసం మహిళల కోసం ఎనలేని జ్ఞాన పోరాటాలు నిర్వహించారని , ఓటు అనే ఆయుధాన్ని అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కు గా అందించారని అన్నారు, ఆయన వర్ధంతి రోజున అందరూ ప్రతిజ్ఞ భూని రాజ్యాంగ రక్షణ కోసం కృషి చేయాలని, నేడు అన్ని వర్గాల ప్రజలు స్వేఛగా జీవిస్తున్నారు అంటే ఆ మహనీయుని త్యాగఫలమేనని తెలిపారు, దేశ పీడిత ప్రజల కోసం అంబేద్కర్ తన కుటుంబాన్నే త్యాగం చేశారని, బాబాసాహెబ్ ఆశయ సాధన కోసం అందరూ పనిచేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు, శానిటైజర్ అధికారి అశోక్ చౌహన్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జేబీ శౌరి, ప్రముఖ న్యాయవాది మారపాక రమేష్, జె బి పి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్, మాదిగ వనభోజనాల రూపకర్త చదలవాడ సూరి, మాదిగ జేఏసీ నాయకులు మోదుగు జోగారావు ,ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి కనకం సూరిబాబు ,మాజీ కోఆప్షన్ నెంబర్ సయ్యద్ మీరాభి, సిపిఐ మండల నాయకులు బొడ్డు కేశవరావు, జలగం యువసేన నాయకులు సయ్యద్ యాకూబ్ అలీ, వార్డ్ ఆఫీసర్ రవి ,మాదిగ ఐక్యవేదిక మండల కార్యదర్శి గుండేటి వెంకట రాములు, గౌరవ సలహాదారులు కత్తి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యలపై అధికారులతో కలిసి కార్పొరేటర్ గంగాధర్ పాదయాత్ర



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 6 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నేతాజీ నగర్ లో స్థానిక ప్రజా సమస్యలపై గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పాదయాత్ర చేశారు.ఈ సందరరేగా కాలనీ వీదుల్లో పర్యటించి అక్కడి సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు.ఈ మేరకు తమ కాలనీలో నూతన సివరేజి పైప్ లైన్ ఏర్పాటు చేసి డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని చేసిన ఫిర్యాదు మేరకు అతి త్వరలో ప్రత్యేక దృష్టి సారించి నూతన పైప్ లైన్లను ఏర్పాటు చేసేందుకు వాటర్ వర్క్స్ అధికారులతో చర్చించి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. వీటితో పాటు పెండింగ్ లో ఉన్న సీసీ రోడ్లను పూర్తి చేయాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ని కోరారు.ఈ సందరరేగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తక్షణమే స్పందించి అక్కడే ఉన్న అధికారులకు వాటిని నోట్ చేసుకొని వీలైనంత త్వరగా అందుకు అవసరమైన నిధులు కేటాయించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు ఆదేశించారు.పెరుగుతున్న జనాభా దృశ్య డ్రెయినేజీ పైప్ లైన్ డయా పెంచి లెవల్స్ తో అనుసంధానం చేస్తూ ఒక్క కాలనీ నుండి మరొక కాలనీ కి మధ్యన ఇబ్బందులు తలెత్తకుండ పనులు ప్రణాళిక బద్దంగా అన్ని కాలనీలకు దశలవారీగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం ఏఈ రషీద్,నేతాజీ నగర్ అధ్యక్షులు రామచందర్ యాదవ్, ఉపాధ్యక్షులు రాయుడు సీనియర్ నాయకులు శేఖర్,నరసింహ,వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్ స్థానిక నేతలు,కాలనీ వాసులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సమాన హక్కుల కోసం పోరాడిన గొప్ప మానవతావాది అంబేద్కర్.

**ఘన నివాళులు అర్పించిన కార్పొరేటర్ హమీద్ పటేల్**



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 6 (వార్తాప్రభ):**బాబా సాహెబ్ డా. బీఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా,కొండాపూర్ డివిజన్ పరిధిలోని,సిద్దిక్ నగర్ బస్తీలోని అంబేద్కర్ కూడలి వద్ద ఉన్న బాబా సాహెబ్ డా.బీఆర్ అంబేద్కర్ వారి విగ్రహానికి స్థానిక నాయకులతో కలసి కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ హమీద్ పటేల్ మాట్లాడుతూ,డా బీ ఆర్ అంబేద్కర్ వర్ధంతిని ఏటా 'మహాపరినిర్వాన్ దివస్'గా జరుపుకుంటున్నామని అన్నారు. దేశంలోని అణగారిన వర్గాల ఆర్థిక, సామాజిక సాధికారికతకు అంబేద్కర్ చివరి వరకూ పోరాటం చేశారన్నారు.రాజ్యాంగ పరిషత్తు సభ్యునిగా అంబేద్కర్ విశేషంగా కృషి చేసి రాజ్యాంగ రచనలో ప్రముఖ పాత్ర వహించారన్నారు.బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికీ, శ్రేయస్సు కొరకు,వారికీ సమాన హక్కుల కొరకు పోరాడిన గొప్ప అభ్యుదయ వాది అని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హమీద్ పటేల్ తో బాటుగా సిద్దిక్ నగర్ కాలనీ అధ్యక్షులు బుడుగు తిరుపతి రెడ్డి,మాజీ అధ్యక్షులు కాలే బసవ రాజు,సీనియర్ నాయకులు నందు,భాస్కర్,రవీందర్ రెడ్డి,విష? వర్ధన్ రెడ్డి,సాయి,రాజు,కుమార్, వినోద్, కేశవరావు,రేఖ,మణెమ్మ,సరోజినీ రెడ్డి,రాము యాదవ్,యాదగిరి యాదవ్,విజయ్,కచ్చావ దీపక్ తదితరులు పాల్గొన్నారు.

## ""సఖి" ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే




**కొంపల్లి, డిసెంబర్ 6, (వార్తాప్రభ) :** కొంపల్లి మున్సిపాలిటీ పరిధి శ్రీ కన్వెన్షన్ నందు రెండు రోజుల పాటు నిర్వహించనున్న సఖి ఎగ్జిబిషన్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ... వినియోగదారుల అభిరుచులను అర్థం చేసుకుంటూ వ్యాపారివృద్ధిలో నూతన ఉత్పత్తులను రూపొందించడంలో ఎగ్జిబిషన్ లు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ పూజారి వసంత లక్ష్మణ్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు సంగీతా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ అందుబాటులో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 6, (వార్తాప్రభ) :** జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి పలు ఆహ్వానాలు, వినతులు అందజేయగా ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.... ప్రజల సంక్షేమం, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధే పరమావధిగా పనిచేస్తున్నామన్నారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

## ధాన్యం కొనుగోలు కేంద్రం ను ఆకస్మికంగా తనిఖీ ట్రైని కలెక్టర్ సౌరబ్ శార్మా



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్, పిఎసిఎస్ కొత్తగూడెం అధ్వర్యంలో నిర్వహించబడుతున్న సుజాతనగర్ ధాన్యం కొనుగోలు కేంద్రం ను ఆకస్మికంగా తనిఖీ జిల్లా ట్రైని కలెక్టర్ సౌరబ్ శార్మా , అనంతరం సుజాతనగర్ ధాన్యం ఆరబెట్టుకొన్న రైతులతో మాట్లాడి రైతుల సమస్యలను అడిగి పలు సూచనలు తెలిపారు , ఈ కార్యక్రమం లో సుజాతనగర్ మండల ఎమ్మార్వో వనం కృష్ణ ప్రసాద్ కృష్ణ , ఏవో నర్మధ, ఏ ఈ ఓ ప్రనుషా, సిబ్బంది రైతులు పాల్గోన్నారు.

# రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ప్రపంచానికి ఆదర్శం!!

**ప్రజాస్వామ్య పరిపాలన దార్శనికులు**
**రామగుండం బిజెపి నేత కందుల సంధ్యారాణి**



**పెద్దపల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 6 (వార్తాప్రభ ప్రతినిధి)** రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ప్రపంచానికి ఆదర్శం అని రామగుండం బిజెపి నేత కందుల సంధ్యారాణి అన్నారు. ఈ మేరకు శనివారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ...... యువత రాజ్యాంగ నిర్మాతను ఆదర్శంగా తీసుకొని సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలన్నారు. ప్రజాస్వామ్య పరిపాలన దార్శనికులు అని కొనియాడారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్!!

- భారత రాజ్యాంగ సృష్టికర్త, మహా మేధావి
- దేశానికి దశ దిశ చూపించిన మార్గదర్శకులు
- అంబేద్కర్ సంఘం నాయకులు వడ్డేపల్లి సురేష్



**పెద్దపల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 6 (వార్తాప్రభ ప్రతినిధి)** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ సృష్టికర్త, న్యాయ కోవిదుడు, రాజ్యాంగం ద్వారా దేశానికి దశ, దిశ చూపిన మహానుభావుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని అంబేద్కర్ సంఘం నాయకులు వడ్డేపల్లి సురేష్ కొనియాడారు. ఈ మేరకు శనివారం రామగుండం అంబేద్కర్ చౌక్ వద్ద ఎస్సీ ఎస్టీ అసోసియేషన్, అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందరరేగా నాయకులు మాట్లాడుతూ.......నేటితరం యువకులు, రాజకీయ నాయకులు ఆయన ఆశలను, ఆశయాలను ముందుకు తీసుకువెళ్లేందుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# అగర్వాల్ సమాజ్ ఎ ఎస్ టి సూపర్ సింగర్స్ పోస్టర్ ఆవిష్కరణ



**హైదరాబాద్ :డిసెంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అగర్వాల్ సమాజ్ తెలంగాణ నిర్వహించనున్న ఎ ఎస్ టి సూపర్ సింగర్స్ పోస్టర్ను శనివారం ఆవిష్కరించారు. ఈ నెల 15 నుంచి 22వ తేదీ వరకు ఈ పోటీలు బషీర్ బాగ్ లోని భారతీయ విద్యా భవన్ లో జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో అగర్వాల్ సమాజ్ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా, ఉపాధ్యక్షుడు రూపేష్ అగర్వాల్, గౌరవ మంత్రి వికాష్ కుమార్ కేషన్, కార్యక్రమ చైర్మన్ డాక్టర్ దిలీప్ పసారి, నిర్వాహక కమిటీ సభ్యులు మహేంద్ర అగర్వాల్, దినేష్ చంద్ర అగర్వాల్, అశోక్ జిందాల్, పంకజ్ సంఘి, ముఖేష్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## అమెరికాలో పుడితే పౌరసత్వం ఇచ్చేస్తారా?..

అమెరికాలో తాత్కాలిక వీసాపై ఉద్యోగాలు చేసే జంటకు అక్కడే పిల్లలు పుడితే అటోమెటిక్ గా సిటిజన్ షిప్ లభిస్తుంది. ఈ అవకాశాన్ని భారత్ లాంటి దేశాల ప్రజలు చాలా చక్కగా వాడుకుంటూ వచ్చారు. అమెరికా వెళ్ళిన ఇండియన్ మహిళలు కన్సీవ్ అయితే పిల్లుల పుట్టేదాకా ఇండియావైపు రారు. కారణం తమ పిల్లలకు పౌరసత్వం లభిస్తుందనే. దశాబ్దాల కాలంగా వస్తున్న ఈ అనవాయితీకి ట్రంప్ సర్కార్ చెక్ పెట్టింది. తాత్కాలికంగా ఉద్యోగ నిమిత్తం వచ్చి ఇక్కడ పిల్లల్ని కన్నంత మాత్రాన వారికి సిటిజన్ షిప్ ఇవ్వబోమని కరాఖండిగా ట్రంప్ ప్రకటించడమే కాకుండా ఆదేశాలు జారీ చేశారు. ఇది సంచలనంగా మారింది. అయితే ఈ ఆదేశాలపై పలువురు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. కేసు ట్విస్టులపై ట్విస్టులు తిరుగుతోంది. . యూఎస్ సుప్రీం కోర్టు ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ జారీ చేసిన ఎగ్జిక్యూటివ్ ఆదేశాలపై వాదనలు వినడానికి సంసిద్ధత వ్యక్తం చేసింది అమెరికాలో జన్మించిన విదేశీ పిల్లలకు జన్మత: లభించే పౌరసత్వం ఇకపై కుదరదని ట్రంప్ ఇచ్చిన ఆదేశాల చట్టబద్ధతను నిర్ణుంచేందుకు సుప్రీం కోర్టు అంగీకరించింది. వందేళ్లకు పైగా అమల్లోఉన్న ఈ చట్టాన్ని సవరించేందుకు ట్రంప్ నిర్ణుం తీసుకున్న విషయం తెలిసిందే. జనవరి 20న ట్రంప్ ఆధికారికంగా బాధ్యతలు స్వీకరించాక...అమెరికాలో పుట్టబోయే విదేశీ పిల్లలకు లభించే అమెరికా పౌరసత్వానికి సంబంధించి కీలక ఆదేశాలపై సంతకాలు పెట్టారు. ఫిబ్రవరి 19 తర్వాత పుట్టిన పిల్లలకు అమెరికా పౌరసత్వం కల్పించకుండా నిలిపివేయాలని ఫెడరల్ ఏజెన్సీలను ఆదేశించారు. తలిదండ్రులు అమెరికా సిటిజన్లు , శాశ్వత నివాసులు కాకపోతే వారికి పుట్టే పిల్లలకు సిటిజన్ షిప్ ఇవ్వరాదని నిర్ణుంచారు. ఇద్దరు తెలుగు విద్యార్థుల దుర్మరణం అమెరికాలో తాత్కాలికంగా పనిచేసే, సందర్శించే విదేశీయలకు చట్టం పౌరసత్వం కల్పించదని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కార్యాలయ నిర్వాహకాధికారులు వాదిస్తున్నారు. అమెరికాను తాత్కాలికంగా సందర్శించే విదేశీయులు ఇక్కడి చట్టపరిధి కిందికి రారు కాబట్టి...వారి పిల్లలకు పౌరసత్వం కల్పించాల్సిన అవసరం లేదని వారంటున్నారు. అయిత ఈ ఎగ్జిక్యూటివ్ ఆదేశాలు అందిన వెంటనే దీన్ని సవాలు చేస్తూ న్యాయస్థానంలో పలు కేసులు పడ్డాయి. దీంతో పలువురు ఫెడరల్ న్యాయమూర్తులు ఈ ఆదేశాన్నితాత్కాలికంగా నిలిపివేశారు.అయితే జూన్ 27న సుప్రీం కోర్టు స్పందిస్తూ జిల్లాల్లోని ఫెడరల్ కోర్టులకు ఇలా దేశవ్యాప్తంగా ఆదేశాలు, యూనివర్సల్ ఇంజెక్షన్ ద్వారా ఎగ్జిక్యూటివ్ ఆదేశాలను తాత్కాలికంగా నిలిపివేసే అధికారం లేదని తేల్చి చెప్పింది.

## నియమబద్ధ ప్రణాళికతో విజయం తథ్యం..

**ఇగ్నో ప్రాంతీయ కేంద్రం మానసిక వికాస నిపుణులు డాక్టర్ బి ప్రసాద బాబు**





**విజయవాడ పశ్చిమ, నవంబర్ 6:-(వార్తా ప్రభ ప్రతినిధి)** విద్యార్థులు నియమబద్ధ ప్రణాళిక రూపొందించుకొని కష్టపడి చదువుకొని ఉన్నతి సాధించాలని ఇగ్నో ప్రాంతీయ కేంద్రం మానసిక వికాస నిపుణులు డాక్టర్ బి. ప్రసాద్ బాబు చెప్పారు. పాతబస్తీలోని ఎస్ కే పి వి వి హిందూ హై స్కూల్ లో 10వ తరగతి చదువుతున్న 100 మంది విద్యార్థులకు " పరీక్షలు –భయాందోళనలు" అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రసాదబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పదవ తరగతి విద్యార్థులకు ఏర్పాటు చేసిన 100 డేస్ ప్లాన్ ప్రతి ఒక్కరు తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. నిత్య అభ్యాసంతోనే అధిక మార్కులు సాధించవచ్చు అన్నారు. పరీక్షలు అయ్యేంతవరకు టీవీ, మొబైల్ వంటి సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలని కోరారు. చదివింది మర్చిపోకుండా ఉండాలంటే ఎప్పటికప్పుడు చదివిన ప్రశ్నలను చూసి మరియు చూడకుండా ప్రాక్టీస్ చేయాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంచర్ల శ్రీనివాసరావు సభకు అధ్యక్షత వహించారు. ఉపాధ్యాయుల ప్రతినిధి బి. బ్రహ్మేశ్వర రావు, సీనియర్ ఉపాధ్యాయులు జే. ఆనందకుమార్, జి. పురుషోత్తం కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## ఘనంగా బిఆర్ అంబేద్కర్ వర్ధంతి.



**మచిలీపట్నం డిసెంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం సర్వజన గవర్నమెంట్ జనరల్ హాస్పటల్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి ను ఘనంగా నిర్వహించారు. హాస్పటల్ క్యాజువాలిటీ నందు హాస్పటల్ సూపరింటెండెంట్ ఆశాలత చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా సూపర్డెంట్ ఆశాలత మాట్లాడుతూ భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. అస్పృశ్యతను కూకటి వేళ్లతో పెకిలించిన వ్యక్తి అని కీర్తించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్స్ శ్రీనివాస్, భానుమూర్తి, ఆర్ఎంఓ నిరంజన్ ,నర్సింగ్ సూపరింటెండెంట్ మేడం ఆశాజ్యోతి, నర్సింగ్ స్టాఫ్, హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## "డాక్టర్ నందకిషోర్ కు ఐఎంఏ రాష్ట్ర ఉత్తమ అధ్యక్షుని జాతీయ అవార్డు"



**గుంటూరు టౌన్ డిసెంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షునిగా రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి, వైద్యుల సమస్యల్ని తెలుసుకొని ,పరిష్కారం కు కృషి చేయడం ,రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత అధికారులతో కలిసి రాష్ట్ర ప్రజారోగ్య పరిరక్షణ చర్యలలో పాలు పంచుకోవడం వంటి సేవలకు గాను 2024– 2025 సంవత్సరంకు ఉత్తమ రాష్ట్ర అధ్యక్షుని అవార్డు ఐఎంఏ ఆంధ్రప్రదేశ్ శాఖ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గార్లపాటి నందకిషోర్ కు లభించింది. ఈ మేరకు ఐఎంఏజాతీయ కార్యాలయం ఢిల్లీ నుండి సమాచారం వచ్చింది. ఈ అవార్డును ఈనెల 27, 28 తేదీలలో గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ లో నిర్వహించే ఐఎంఏ జాతీయ సదస్సులో ప్రముఖుల చేతుల మీదుగా డాక్టర్ నందకిషోర్ అందుకోనున్నారు. తనకు జాతీయఅవార్డు లభించిన సందర్భంగా రాష్ట్ర వైద్యులందరికీ డాక్టర్ నందకిషోర్ కృతజ్ఞతలు తెలిపారు .జాతీయ అవార్డు కు ఎంపిక కావడం పట్ల ఐఎంఏ పూర్వ అధ్యక్షులు డాక్టర్ నాగెళ్ల కిషోర్, సిజిపి డైరెక్టర్ డాక్టర్ ఎం.ఫర్నికుమార్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం సుభాష్ చంద్రబోస్ ,ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పి.బాలరాజు ,ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ ,డాక్టర్ దగ్గు మాటి శ్రీహరి రావు తదితరులు అభినందనలు తెలిపారు. గుంటూరు బ్రాంచ్ కి చెందిన డాక్టర్ నందికిషోర్ కి ఈ అవార్డు లభించడం పట్ల ఐఎంఏ గుంటూరు శాఖ ప్రస్తుత అధ్యక్షులు డాక్టర్ టీ . సేవ కుమార్ , పూర్వఅధ్యక్షులు డాక్టర్ వై. సుబ్బారాయుడు, కార్యదర్శి డాక్టర్ బి .సాయికృష్ణ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎం. శివప్రసాద్, సంయుక్త కార్యదర్శి డాక్టర్ సిహెచ్. శ్రీనివాసరెడ్డి, బ్రాంచ్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## కృష్ణఘాట్ కి కర్మ కాండలకు వచ్చారో...మీ ఖర్మ కాలినట్టే........

- హిప్నోటైజ్ మాటలతో మీ జేబులు ఖాళీ
- ఇక్కడ చదివేది మంత్రాలకన్నా వసీకరణ మాటలే అధికం
- పితృ పిండ ప్రదానం కే రూ 25 వేలు వసూళ్ళు

(యేమినేని వెంకట రమణ)



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**హైన్దవ సంప్రదాయం, సెంటిమెంట్ ని కొందరు పురోహితులు తమకు ఆర్థిక వనరులు గా మార్చుకొంటున్నారు. ముక్యంగా చనిపోయిన పెద్దలకు సంబంధించిన చితా భస్మం..... పవిత్ర పుణ్య నదీ జలాల్లో హస్తకలు నిమజ్జనం చేయడం వారసులు నదీ స్నానాలు చేయడం, ఏడాది కాగానే ఒక్కసారి పిండ ప్రదానం చేయడం వల్ల చనిపోయిన వారి ఆత్మశాంతి చేకూరుతుందనే నమ్మకాన్ని కొందరు పురోహితులు అడ్డగోలుగా సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అది విజయవాడలో పవిత్ర కృష్ణ ఒడ్డున బెజవాడ కనకదుర్గమ్మ చెంతనే నియంత్రణ లేని దోపిడీకి దారితీస్తుందని పలువురు గగ్గోలు పెడుతున్నారు. కృష్ణానదీ తీర్థ పురోహిత సంఘం నాయకులు ఈ దోపిడీని నియంత్రణ చర్యలు తీసుకోవాలని భాదితులు విజ్ఞప్తి చేస్తున్నారు. పితృదేవతలకు పిండ ప్రదానంకి ఎంత వసూలు చెయ్యాలో నియంత్రణ లేదు ఇటీవల ఓ కుటుంబం హైదరాబాద్ నుండి విజయవాడ వచ్చి పితృదేవతలకు పిండ ప్రదానం చేయించుకున్నారు. వారికి మంత్రాలు కంటే సెంటిమెంట్ గా వసీకరణ మాయ మాటలు చెప్పి రూ 25 వేలు వసూలు చేశారని విశ్వసనీయ సమాచారం. అదేమిటంటే మనం ఎంతో సంపాదిస్తున్నాము తలిదండ్రులు కోసం అదీను ఏడాది తరువాత ఖర్చు పెట్టేదాంట్లో కూడా ఆలోచిస్తే వారికి ఆత్మశాంతి చేకూరదు.... ఆలోచించ కండి ఎంతో మహిమాన్విత మంత్రాలు చదువు తన్నామంటూ వసీకరణ మాయ మాటలతో బెదరగొడుతున్నారు. అంతే కాకుండా అయ్యా మీరెంతో సంపాదిస్తున్నారు. పురోహితులకు మంచి భోజనం పెట్టిస్తే మీ మీ సంపాదన రెట్టింపు అవుతుంది. మేము 10 మందిమి, ఒక్కోసారి 50 మందిమి ఉన్నామని ఫైవ్ స్టార్ హొటల్ భోజనాలు చేయాలనే చిన్న




కోరికలు తీర్చుకొనేందుకు మీలాంటి వారు పెద్దమనస్సు చేసుకోవాలని తమదైన శైలిలో మభ్యపెడుతు....సెంటిమెంట్ గా ఎదుటివారి బలహీనతను క్యాష్ చేసుకుంటున్నారు. ఇలాంటి అరాచకాలు నియంత్రణ కోసం గత పుష్కరాల్లో తల్లిదండ్రులకు పిండ ప్రదానం చేసేందుకు పురోహితులు కేవలం రూ 300 మాత్రమే వసూలు చేయాలని అదేశాలు జారీ చేసిన ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యాత్రికులు దోపిడీకి గురవ్వకుండా ప్రత్యేక నిఘా బృందాలు ఏర్పాటు చేశారు. అస్సలు కృష?మ్మ ఘాట్ వి ఎమ్ సీ పరిధిలో ఉన్నందున వి ఎమ్ సి అధికారులు పిండ ప్రదానం, హస్తికల నిమజ్జనం, చితా భస్మం నిమజ్జనం తదితర క్రతువులకు న్యాయమైన ధరలు నిర్ణుంచి దాన్ని నోటీస్ బోర్డులో ధరల పట్టిక ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు. ఇదిలావుండగా కొందరు పురోహితులు చేస్తున్న ఆర్థిక దోపిడీ గురించి కృషా? నదీ తీర్థ పురోహిత సంఘం అధ్యక్షులు బంకు పల్లి రామకృష్ణశర్మ ని ""వార్తా ప్రభ ప్రతినిధి"" వివరణ అడుగ్గా.. పురోహితులు చేస్తున్న కొన్ని అరాచకాలు, వసీకరణ యత్నాలు తన దృష్టి కి వచ్చాయని అంగీకరించారు. ఐతే అందరినీ తప్పు పట్టలేమని కొందరు మాత్రమే ఇలా చేస్తున్నందున తమ వంతుగా ప్రక్షాళనకు సిద్ధమైయ్యామని తెలిపారు. ఈ నెల 17 తేదీన తమ సంఘం సభ్యులు 74 మందితో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయాలని నిర్ణయించామని ఆ సమావేశంలో నీతి నిజాయితీ కి సంబంధించిన కొన్ని అంశాలపై కఠినమైన నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని రామకృష్ణశర్మ వివరించారు.

## ఐ ఏ ఎస్ ,ఐ పి ఎస్ లను వాడు వీడు అంటూ సంభోదించన ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

**బి సి సామాజిక నాయకులు డిమాండ్**



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గం బీసీ యాదవ సామాజిక వర్గాల నాయకులు ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డి బి సి ఐ పి ఎస్ ఐ ఏ ఎస్ లకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం యాదవ కుల సంఘ అధ్యక్షులు నమ్మి భాను ప్రకాష్ యాదవ్ సభ్యులతో చిట్టి నగర్ లో ఉన్న సంఘం కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ!పులివెందుల శాసనసభ్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఐఏఎస్ ఐపీఎస్ అధికారులను వాడు వీడు అంటూ వ్యంగ్యంగా మాట్లాడిన అంశాన్ని తెలుగుదేశం పార్టీ బీసీ యాదవ సామాజిక వర్గాల నాయకులు ముక్తకంఠంతో ఖండిస్తున్నామన్నారు!ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ ఐ ఏ ఎస్ ఐ పి ఎస్ అధికారులను 'వాడు, వీడూ' అని అవమానకరంగా సంబోధించడం యాదవ సామాజిక వర్గాన్ని తీవ్రంగా బాధించిందన్నారు!సాధారణ యాదవ బీసీ కుటుంబం నుంచి వచ్చి ఐఎఎస్ అయ్యి రాష్ట్రానికి సేవలు అందించిన పి కృష?య్య తో పాటు యాదవ్ కులానికి చెందిన మరో యువ ఐపీఎస్ అధికారి జెట్ట గోపీనాథ్ ని కూడా అదే దారిలో వాడు,వీడు, అని అవమానకరంగా మాట్లాడడాన్ని ఒక యాదవ కుల సంఘమే కాకుండా మొత్తం బీసీ కులాలు అన్నిటిని కూడా బాధిస్తుందన్నారు!అలాగే మీ పైన మీ పార్టీ నేతల పైన అక్రమ ఆదాయ కేసులు ఉన్న ఒత్తిడి వల్ల ప్రతి విషయంలోనూ జగన్ అడ్డంగా మాట్లాడటం అలవాటుగా మారిపోయిందన్నారు. సమాజానికి గౌరవంగా సేవ చేస్తున్న అధికారుల్ని ఇలా అవహేళన చేయడంలో మీ అహంకారం ఎంతనేది ప్రజలందరికీ ఇట్టే అర్థమవుతుందని ఇప్పటికే ఇటువంటి నీ మాటలు చేష్టల వల్ల మీ పార్టీకి దూరంగా ఉండే బీసీ కులాలు పూర్తిగా మీ వైసీపీ పార్టీని వీడుతారన్నారు. ఇప్పటికైనా మీ తీరుని మీ చర్యలను మార్చుకొని బేషరత్తుగా బీసీలకి యాదవులకి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ సమావేశంలో కుల సంఘం సభ్యులు కిలాని కమేష్ యాదవ్ ,పూజల శ్రీను యాదవ్ ,ఉరివిటి మోహన్ యాదవ్,కోరాడ రామారావు యాదవ్, తో పాటు బిసి నాయకులుకంబాల దుర్గారావు రామకృష్ణ వాసు, తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి అండ్ రెడ్డి బ్రదర్స్ అందించిన బేబీ వార్మర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కామినేని



**కలిదిండి డిసెంబర్ 6 (వార్తా ప్రభ)** కైకలూరు నియోజకవర్గం,కలిదిండి మండలం,మూలలంక గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెడ్డి అండ్ రెడ్డి బ్రదర్స్ సమన్వయంతో ఏర్పాటు చేసిన శిశు సంరక్షణ వేడి యంత్రం (బేబీ వార్మర్) ను ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యుడు డా. కామినేని శ్రీనివాస్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతూ, పుట్టి పెరిగిన ఊరి అభివృద్ధికి యువత, దాతలు ముందుకు రావడం ఎంతో ప్రశంసనీయం అని పేర్కొన్నారు. ప్రభుత్వంపై భారం లేకుండా గ్రామ ప్రజలకు అవసరమైన వైద్య సదుపాయాలను అందించడం మంచి సేవ భావన అని అన్నారు. శిశువుల ప్రాణాలను రక్షించడంలో బేబీ వార్మర్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, రెడ్డి అండ్ రెడ్డి బ్రదర్స్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## తహశీల్దారు కార్యాలయంలో డా: బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలతో ఘన నివాళి.... చేజర్ల తహశీల్దారు ఆర్.మస్తానయ్య**



**చేజర్ల డిసెంబర్ 06 (వార్తాప్రభ)** భారత రాజ్యంగ నిర్మాత న్యాయవాది ఆర్థిక శాస్త్రవేత్త రాజకీయ నేత సంఘ సంస్కర్త అధ్యాపకుడు భారతరత్న డాక్టర్ భీంరావ్ రాంజీ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా చేజర్ల మండల తహశీల్దారు రెవెన్యూ సిబ్బంది కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.అట్టడుగు వర్గాల అభ్యున్నతి సమానత్వం కోసం ఆయన చేసిన కృషి అనన్యమైనదని తహశీల్దారు మస్తానయ్య తెలిపారు.చదువు ద్వారా పోరాటం ద్వారా సమాజంలో సమూల మార్పును తీసుకురావాలని కలలు కన్న మహనీయుడు అని ఆయన కొనియాడారు.ఈ పవిత్రమైన రోజున మనం ఆయన ఆశయాలను స్మరించుకుంటూ బాబాసాహెబ్ కి ఘన నివాళులు అర్పించారు.

## పశ్చిమ వైసిపి కార్యాలయంలో డా బిఆర్ అంబేద్కర్ కి ఘన నివాళులు

**డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కి ఘన నివాళులర్పించిన వైసిపి నేతలు**



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సమసమాజ స్వాప్నికుడు, దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డా బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మాజీ మంత్రి, పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు శనివారం బ్రాహ్మణ వీధిలోని విజయవాడ పశ్చిమ వైసిపి కార్యాలయం నందు నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షులు గంపల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో డా బిఆర్ అంబెద్కర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని డాక్టర్ బి ఆర్ అంబెద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

## కృష్ణా మిల్క్ ఫ్యాక్టరీ ప్రాంగణంలో డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ కి ఘన నివాళులు



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబెద్కర్ 70వ వర్ధంతి సందర్బంగా కృష్ణా మిల్క్ యూనియన్ ఫ్యాక్టరీ ఆవరణ లో భారత రాజ్యాంగ రూప శిల్పి, బహుముఖ ప్రజ్ఞావంతుడు, మాజీ కేంద్ర న్యాయ శాఖ మాత్యులు, ప్రముఖ సంస్కరణ వాది, భారత రత్న డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ కి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన విగ్రహానికి పూలమాల వేసి కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు నివాళులు అర్పించారు.ఈ సందర్భముగా కృష్ణామిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ భారత దేశానికి డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ అందించిన సేవలు ఎనలేనివి అని కొనియాడారు. ఆయన ప్రపంచ దేశాలు గర్వించే విధంగా భారత రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడన్నారు. అంబేద్కర్ గొప్ప సామాజిక దార్శనికుడు అని, ఆయన జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకమని. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో కృష్ణా మిల్క్ యూనియన్ మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వర బాబు , సమితి అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఏసీఏ తరుఫున ఇండియా క్రికెట్ క్రీడాకారులకు జ్ఞాపికలు బహుకరణ

***రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, కోచ్ గంబీర్ లకు జ్ఞాపికలు అందజేత***

***జ్ఞాపికలు అందించిన ఎసీఏ ప్రెసిండెంట్ కేశినేని శివనాథ్, సెక్రటరీ సానా సతీష్ బాబు***



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఏసీఏ--వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం లో ఐ.డి.ఎఫ్.సి ఫస్ట్ బ్యాంక్ సిరీస్ లో భాగంగా దక్షిణాఫ్రికా తో మూడో వన్డే తలపడేందుకు విచ్చేసిన ఇండియా క్రికెట్ టీమ్ కు ఏసీఏ ప్రెసిడెంట్ కేశినేని శివనాథ్, సెక్రటరీ సానా సతీష్ బాబు స్వాగతం పలికారు. అనంతరం సీనియర్ ప్లేయర్స్ ఓపెనర్ బ్యాట్స్ మెన్ రోహిత్ శర్మ, స్టార్ బ్యాట్స్ మెన్ విరాట్ కోహ్లీ, కోచ్ గౌతమ్ గంభీర్ లకు ఏసీఏ తరుఫున జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ సి.వో.వో గిరీష్ డోంగ్రీ, ఏసీఏ స్టేడియం చైర్మన్ ప్రశాంత్, ఏసీఏ వైస్ ప్రెసిడెంట్ బండారు నరసింహారావు, కోశాధికారి దండమూడి శ్రీనివాసరావు, ఏసీఏ కౌన్సిలర్ విష్ణు దంతు, బిసిసిఐ అపెక్స్ కౌన్సిల్‌లో భారత క్రికెటర్ల సంఘం (ఐసీఏ) ప్రతినిధి చాముండేశ్వరినాథ్ లతో పాటు ఏసీఏ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కు ఘన నివాళి



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 06(వార్తా ప్రభ ప్రతినిధి):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులర్పించారు.ఇబ్రహీంపట్నంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు మనం పాటిస్తున్న రాజ్యాంగం ఆయన చేతి నుండి వచ్చిన సంపదని, ప్రతి ఒక్కరూ స్వేఛను సార్థకత చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్రీను,సొసైటీ చైర్మన్ కోయా నెహ్రూ ,మున్సిపల్ కౌన్సిలర్లు పులి అరుణ కుమారి,ధరణికోట విజయలక్ష్మి, ఉప్పుతల గోపాలరావు,టిఎన్టియుసి ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కూచిపూడి దిలీప్ కుమార్, కో ఆప్షన్ సభ్యులు షేక్ మహబూబ్ సుభాని,టిడిపి నాయకులు రావి ఫణి,కరిమికొండ బాలాజి, మైల సైదులు, హైదర్,కొత్తపల్లి ప్రకాష్,తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు సినీ రంగంలో మహానటి సావిత్రి పాత్రలు సుస్థిరం...

**మహానటి సావిత్రి కలాపీఠం................కళాపీఠం గౌరవ అధ్యక్షులు మెండు చక్రపాణి..**

**మచిలీపట్నం డిసెంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మహానటి సావిత్రి 90వ జయంతి వేడుకలు శనివారం మచిలీపట్నంలో నిర్వహించారు. సావిత్రి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఢిల్లీ నుండి విచ్చేసిన మెండు చక్రపాణి మాట్లాడుతూ తెలుగు చలనచిత్ర రంగంలో సావిత్రి పాత్రలు మర్చిపోలేనివని అన్నారు. తెలుగు తో పాటు ఇతర భాష చిత్రాల్లో నటించి సావిత్రి సినీ రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక పేజీని ఏర్పాటు చేసుకున్నారన్నారు. రేపల్లె నియోజకవర్గం వడ్డీ వారి పాలెం లో ఉన్నత పాఠశాలలో నిర్మించి ఎంతో మంది విద్యార్థులకు విద్యాదానం చేసిన మహానటి సావిత్రి సేవలు మరువలేము అని అన్నారు. మచిలీపట్నం బార్ అసోసియేషన్



మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ తెలుగు వారి యొక్క నటన వైభవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానటి సావిత్రి అని అన్నారు. ఎంతో మందికి గుప్తా దానాలు చేసి సేవకు మరో రూపం గా నిలిచిన మానవత్వం పరిమళించిన మహా మనిషి సావిత్రి అని అన్నారు. సినిమాలలో వైవిధ్య పాత్రలు నటించి పాత్రలకే వన్నెతెచ్చిన మహానటి సావిత్రి అన్నారు. సావిత్రి కళా పీఠం అధ్యక్షులు బడే ప్రభాకర్ రావు మాట్లాడుతూ తెలంగాణలో రవీంద్ర భారతి లోను ఆంధ్రప్రదేశ్ లో వివిధ జిల్లాలలో సావిత్రి 90వ జయంతి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. సావిత్రి జీవితం నేటి యువతరానికి ఆదర్శప్రాయం అన్నారు. సీనియర్ న్యాయవాది ప్రముఖ సినీ రచయిత కోసూరి మాధవ్ మాట్లాడుతూ సావిత్రి వంటి మహానటులు సీనియర్ రంగంలో అరుదైన నక్షత్రం వంటి వారిని, వారు నటించిన పాత్రలు సహజ జనానికి దగ్గరగా ఉన్నాయని అన్నారు. ఈ సందర్భంగా సావిత్రి కళా పీఠం ఆధ్వర్యంలో మెండు చక్రపాణి లంకిశెట్టి బాలాజీ మండల దుర్గాప్రసాద్ పరుచూరి బాబును సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ టీ. పెద్దిరాజు, మాజీ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ అడపా మురళి, తదితరులు పాల్గొన్నారు.

## డా. బి.ఆర్. అంబేద్కర్ కి దళిత నాయకుల నివాళులు



**గన్నవరం,డిసెంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గన్నవరం లో ఉమ్మడి జిల్లాల మాల మహానాడు అధ్యక్షుడు వీరాబతిని అమలదాసు ఆధ్వర్యంలో డా. బి.ఆర్. అంబేద్కర్ గారి 69వ వర్ధంతి సందర్భంగా శనివారం నాడు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఆమర్తల సోమేశ్వరరావు,గోగులమూడి రత్నం (స్టేట్ నాయకులు), ఉయ్యాల మరియమ్మ (జిల్లా జనరల్ సెక్రటరీ), రవితేజ (రైల్వే అధికారులు) సహా పలువురు అంబేద్కర్ వాదులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, "అంబేద్కర్ అందరివాడుఈ రోజు ఉద్యోగాలు, పదవులు, పని గంటల విధానం, వేతన వ్యవస్థఇవన్నీ అంబేద్కర్ చూపించిన మార్గఫలితం. అందుకే ఆయన ఒక వర్గానికే కాదు, సమస్త భారత ప్రజలకూ చెందిన మహానుభావుడు" అని ముక్తకంఠంతో వెల్లడించారు.

## బుద్దాలపాలెం పంచాయతీ భవనం నిర్మాణానికి శంఖుస్థాపన



**మచిలీపట్నం డిసెంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కూటమి ప్రభుత్వం అభివృద్ధి దిశగా దూసుకెళుతుందని జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ మచిలీపట్నం జనసేన సమన్వయకర్త బండి రామకృష్ణ పేర్కొన్నారు. శనివారం బందరు మండలం బుద్ధాల పాలెం గ్రామంలో పంచాయతీ కార్యాలయ భవనానికి బండి రామకృష్ణ శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ పంచాయతీ శాఖ మంత్రి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొన్ని పవన్ కళ్యాణ్ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి దిశగా కృషి చేస్తున్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు విడుదల చేసే కార్యనిర్వహణలో చొరవ తీసుకోవడం వల్ల అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన చెప్పారు. రానున్న కాలంలో దేశానికి పట్టు కొమ్మలైన గ్రామీణ ప్రాంతాలను పూర్తిస్థాయి అభివృద్ధి చేసి దేశంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో ఉంచేందుకు కృషి చేస్తున్నారని ఆయన వివరించారు. అంతేకాకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు చంద్రబాబు నాయుడుతో పాటు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కూడా రాష్ట్రాన్ని అభివృద్ధి తీసుక అడుగులు వేయడం ఆంధ్ర ప్రజల సుకృతం అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపీచంద్ గోపు సత్యనారాయణ గడ్డం రాజు కాగిత వెంకటేశ్వరావు తో పాటు బుద్దాలపాలెం పిఎసిఎస్ చైర్మన్ కొక్కు లక్ష్మణరావు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే శ్రీనివాస్.



**కైకలూరు డిసెంబర్ 6 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గం, కైకలూరు మండలం వరహాపట్నం, రాచపట్నం గ్రామాల్లో భారత రాజ్యాంగ నిర్మాత, స్వాతంత్ర్య భారత తొలి న్యాయశాఖ మంత్రి, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకుని ఘనంగా నివాళులర్పణ కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఆయన సామాజిక న్యాయం, సమానత్వం కోసం చేసిన మహోన్నత సేవలను స్మరించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా హామీల కమిటీ చైర్మన్, మాజీ మంత్రి, నియోజకవర్గ పెద్దాయన, కైకలూరు శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అర్పించారు. తరువాత మాట్లాడిన ఆయన, అంబేద్కర్ భారత ప్రజాస్వామ్యానికి బలమైన పునాది వేసిన మహానుభావుడని, ఆయన ఆలోచనలు నేటికీ సమాజాన్ని మార్గనిర్దేశనం చేస్తున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి కోఆర్డినేషన్ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు, సర్పంచ్ ఉప్పలపాటి నాగమణి, రాష్ట్ర ప్రభుత్వ కార్మిక సంక్షేమ బోర్డు డైరెక్టర్ నల్లగోపుల చలపతి, టిడిపి నాయకులు వీరాబత్తిన సుధ, జనసేన నాయకులు కొల్లి వరప్రసాద్ (బాబి), గ్రామ టిడిపి అధ్యక్షులు పళ్ళెం తాతారావు, పళ్ళెం అగస్టీన్, మాజీ సర్పంచ్ బోయిన శ్రీనివాసరావు, పెరిచర్ల ప్రసాద్ రాజు, బిజెపి నాయకులు కాగితాల విజయ్ కుమార్, ఎంపీటీసీ పందు గాంధీ, మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు వాసిపల్లి సతీష్ ఖన్నా, వేల్పూరి చంద్రమోహన్, కలిదిండి మండల డీసీ చైర్మన్ ముద్దం భోగేశ్వరరావు, ఉప్పలపాటి జయదేవ్, పెనుగొండ ఆశీర్వాదం, రాచపట్నం టిడిపి నాయకులు బోడావుల ఎలీషా రావు, యలవర్తి శివాజీ, జక్కుల విజయ్ కుమార్, గోట్రు పాట్రిక్ పాల్, పీతల దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

# 63 వ హెూంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవం.

**జిల్లా హెూంగార్డులకు శుభాకాంక్షలు తెలియజేసిన కృష్ణా జిల్లా ఎస్పీ**

**మచిలీపట్నం డిసెంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు 63 వ హెూంగార్డ్స్ ఆవిరావే దినోత్సవ వేడుకల జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వి.వి నాయుడు ముఖ్యఅతిథిగా హాజరై ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు సిహెచ్ రాజా, వి ధీరజ్ నీల్ , టి.విద్యశ్రీ ఇతర పోలీసు అధికారులు పాల్గొని హెూంగార్డ్స్ ఆవిరవే దినోత్సవ సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ పెరేడ్ కమాండర్ సాంబశివరావు నుండి గౌరవ వందనం స్వీకరించి, పరిశీలన కోసం ఏర్పాటు చేయబడిన ప్రత్యేక వాహనంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) , అడిషనల్ ఎస్పీ (ఏ ఆర్) ప్లటూన్ వారీగా సిబ్బంది యొక్క టర్న్ అవుట్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ స్వఛ్ఛందంగా ప్రజాసేవ కోసం ఏర్పడిన రక్షక దళం హెూమ్ గార్డ్స్ అని, కేవలం అతి తక్కువ గౌరవ వేతనంతో ఆంధ్రప్రదేశ్ లో మొట్టమొదటిగా విజయవాడ నగరంలో హెూంగార్డ్ రక్షక దళం ఏర్పాటైందని, జిల్లావ్యాప్తంగా అంచెలంచెలుగా ఎదుగుతూ హెూంగార్డులు తమ సేవలను పోలీసులతోపాటు రక్షణ, ట్రాఫిక్, పోలీస్ స్టేషన్ విధులు, డ్యూటీ డ్రైవర్లుగా, కేంద్ర ప్రభుత్వ సంస్థలకు రక్షణగా విధులు నిర్వహిస్తున్నారన్నారు.ఎవరైనా హెూమ్ గార్డ్ పదవీ విరమణ చెందినా లేదా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు ఒక రోజు గౌరవ వేతనాన్ని అందిస్తున్నట్లు గుర్తు చేశారు. జిల్లాలో పనిచేస్తున్న హెూంగార్డుల సంక్షేమానికి పోలీసు శాఖ ఎల్లవేళల కృషి చేస్తుందని, ఈ హెూం గార్డ్ వ్యవస్థ వాలంటీర్



ఆర్గనైజేషన్ గా ఏర్పాటు చేయబడింది అని, హెూంగార్డులు పోలీస్ శాఖ లో అంతరాగంగా పనిచేస్తుందని, కానిస్టేబుల్ తో పాటుగా వీరి విధినిర్వహణ చేస్తున్నారని, ప్రజా సేవలో నూ, పోలీసు శాఖ ఇమేజ్ ను కాపాడేందుకు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. అనంతరం హెూంగార్డ్ సిబ్బంది ప్లటూన్ల వారీగా అదుతేమైన కవాతును ప్రదర్శిస్తూ హెూంగార్డ్ సిబ్బంది ముఖ్య అతిథులకు గౌరవ వందనం సమర్పించారు.అనంతరం అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఇతర పోలీసు అధికారులతో కలిసి హెూం గార్డ్ ర్యాలీ ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో హెూంగార్డు లు అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ర్యాలీ జిల్లా పోలీసు కార్యాలయం నుండి లక్ష్మి టాకీస్ సెంటర్ వరకు అనంతరం పోలీసు కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగించారు. ర్యాలీలో పోలీస్ అధికారులు అందరూ పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన పళ్లెం నాగేశ్వరరావు.



**కైకలూరు డిసెంబర్ 6 (వార్తా ప్రభ)** వదర్లపాడులో అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు,అంబేద్కర్ సేవలను స్మరించిన పళ్లెం నాగేశ్వరరావు,కైకలూరు నియోజకవర్గంలోని కైకలూరు మండలం వదర్లపాడు గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, మహానుభావుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి పురస్కరించుకుని గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లర్పించారు. గ్రామ కేంద్రంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన మహోన్నత సేవలను స్మరించారు.ఈ కార్యక్రమంలో పళ్లెం నాగేశ్వరరావు ప్రత్యేకంగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అర్పించారు. అంబెద్కర్ బడుగు, బలహీన, వెనుకబడిన వర్గాల కోసం చేసిన అలుపెరగని పోరాటం, సామాజిక న్యాయం కోసం అందించిన మార్గదర్శనం భారతదేశపు భవిష్యత్తును మార్చే శక్తిగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. సమానత్వం, హక్కుల రక్షణ, విద్యావ్యాప్తి వంటి అంశాలలో అంబేద్కర్ చూపిన దారిని నేటికీ దేశం అనుసరిస్తోందని గుర్తుచేశారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు గవ్వాడ నాగేశ్వరరావు, దండే సామేలు, గ్రామస్తులు ఉమ్మిత వీర రాఘవేంద్రరావు, పళ్లెం వెంకటేశ్వరరావు, ఉమ్మెత్త వెంకటేశ్వరరావు, పళ్లెం కుటుంబరావు, మద్దిరాల వాస్తు సుబ్రహ్మణ్యం, దండే సోమరాజు, జడ భీమరాజు, పళ్లెం సత్యనారాయణ తదితరులు పాల్గొని నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గౌరవసూచకాలతో అంబేద్కర్ ను స్మరించుకున్నారు..

# విద్యతో ఎదగండి విజయంతో వికసించండి -ముప్పిడి నాగేశ్వరరెడ్డి

**రెడ్డిగూడెం, డిసెంబర్ 6(వార్తాప్రభ ప్రతినిధి):** సమాజంలో విద్యను బలోపేతం చేయాలనే తన సంకల్పాన్ని మరోసారి నిలబెట్టి, విద్యాదాత, ప్రజా సేవకుడు, ఎంఎన్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి, రెడ్డిగూడెం నారాయణ పబ్లిక్ స్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఆయన పాల్గొని యుటిఎఫ్ రూపొందించిన స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూవిద్యతో ఎదగండి విజయంతో వికసించండి"అని శక్తివంతమైన సందేశాన్ని అందించారు.పదవ తరగతి విద్యార్థుల జీవితంలో ఇది సాధారణ పరీక్ష కాదని, భవిష్యత్తుకు పునాది వేయడానికి ఈ దశ అత్యంత కీలకమని ఉదహరించారు. ఈ స్టడీ మెటీరియల్‌ను సరిగ్గా వినియోగిస్తే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని, క్రమశిక్షణ, పట్టుదల, మరియు సమయాన్ని సరిగ్గా వినియోగించుకోవడం విజయానికి కీలకమని అన్నారు.పరీక్షలు భయపడాల్సినవి కావు సిద్ధం కావాలిమీ కృషి, మీ ఆత్మవిశ్వాసం మీ నిజమైన ఆయుధాలు."అని విద్యార్థులను ఉత్సాహపరిచారు.ప్రతి విద్యార్థి తనలోని ప్రతిభను వెలికితీసి ఉన్నత లక్ష్యాల కోసం కృషి చేయాలని, "విద్య మన చేతిలో ఉన్న భవిష్యత్ నిర్మాణ శక్తి" అని



నాగేశ్వరరెడ్డి గుర్తు చేశారు. అవసరమైతే విద్యార్థుల కోసం మరిన్ని విద్యా కార్యక్రమాలు చేపట్టే బాధ్యతను ఎంఎన్ఆర్ ఫౌండేషన్ తీసుకుంటుందని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, తల్లిదండ్రులు, స్థానికులు,యుటిఎఫ్ టీచర్స్ పాల్గొన్నారు.

## బుడమేరు కాలువలో యువకుడి మృతదేహం లభ్యం



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 06(వార్తా ప్రభ ప్రతినిధి):** మండల పరిధిలోని ఈ లబ్రోలు గ్రామ వద్ద బుడమేరు కాలువలో యువకుడు మృతదేహం కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. లభించిన సమాచారం మేరకు మృతి చెందిన యువకుడు కొండపల్లి కి చెందిన షేక్ రఫీ (26) తండ్రి ఇస్మాయిల్ గా గుర్తించారు. బుధవారం రాత్రి నుండి ఇంటికి రాలేదని తెలుస్తుంది. పోలీసుల మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. ఆత్మహత్య చేసుకున్నాడా,లేక ఎవరైనా చంపారా అనేది పూర్తి దర్యాప్తు తర్వాత తెలియాల్సి ఉంది. ఇబ్రహీంపట్నం పోలీసులు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అన్నదానం కు 15 వేల 116/రూపాయల విరాళం

**పెనుగంచిప్రోలు, డిశంబర్ 6( వార్త ప్రభ )** శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి దేవస్థానం లో జరుగు అన్న ధానం కు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ వాస్తవ్యులు గోపర్తి ఇందిరా వారి కుమారుడు ప్రణవ సాయి. శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి నిత్య అన్నదానం నకు రూ.15116 (పదిహేను వేల నూట పదహారురూపాయలు) విరాళముగా ఆలయ టెంపుల్ ఇన్స్పెక్టర్ శశికపూర్, కృష?మోహన్ లకు అందజేసినారు .వారికి అర్చకులు వేద పండితులచే వేద ఆశీర్వాదం చేసి శ్రీ అమ్మవారి తీర్థప్రసాదములు అందజేయటం జరిగినది.



## అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన జిల్లా కలెక్టర్.



**మచిలీపట్నం డిసెంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** భారత రాజ్యాంగాన్ని ముందుచూపుతో పటిష్టంగా రూపొందించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిరస్మరణీయులని, వారిని స్మరించుకుంటూ వారి ఆదర్శాలను పాటించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రజలకు పిలుపునిచ్చారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశం మందిరంలో వారి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ముందుచూపుతో ఆ సమయంలో తన ముందుకు వచ్చిన కొన్ని అంశాల ఆధారంగా భారత రాజ్యాంగాన్ని పటిష్టంగా రూపొందించారన్నారు. అందుకే దేశ సమగ్రత, సమైక్యత, సార్వభౌమత్వం నిరంతరం కొనసాగుతున్నదన్నారు. దేశంలో ఏ ఒక్క వ్యవస్థ నియంతలా వ్యవహరించకుండా అవసరమైన విభాగాలు, విలువలను రాజ్యాంగం లో పొందుపరిచారన్నారు. ఏ ఒక్కరు వారికున్న అధికారాన్ని ఎక్కడ ఎక్కువగా వాడాలన్నా హద్దు మీరుతున్నా కూడా ఇంకొక సంస్థ రక్షించే అధికారం ఉందన్నారు. సమాజంలో అందరూ సమానంగా అభివృద్ధి చెందాలని వెనుకబడిన వర్గాలు, అణగారిన వర్గాల వారికి వెసులుబాటు కల్పించారన్నారు. దేశానికి స్వాతంత్రం లభించి 75 సంవత్సరాలైనా చాలా పటిష్టంగా ఉండి ముందుకు దూసుకెళ్తోందన్నారు. అంబేద్కర్ను స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో వారు చూపిన ఆదర్శాలను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, కలెక్టరేట్ ఏవో రాధిక, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## తాత సాంబశివరావు ఆధ్యాత్మిక సేవలు అభినందనీయం



**చెరుకుపల్లి మండలం డిసెంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాజోలు గ్రామానికి చెందిన భజన గురువు తాతా సాంబశివరావు హైదరాబాదుకు చెందిన మనం ఫౌండేషన్ సాంస్కృతిక విభాగం తరపున కళాబ్రహ్మ "భజన సామ్రాట్"అవార్డులు పొందారు. ఈ సందర్భంగా నగరం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ తాతా సాంబశివరావు తన భజన సమాజం ద్వారా అనేక దేవాలయాలలో భజన సంకీర్తనలు చేయడమే కాకుండా ఆయన యొక్క ఆధ్యాత్మిక సేవలు అభినందనీయమని కొనియాడారు. నిరాడంబరుడు నిగర్వి అయినా సాంబశివరావుకు అవార్డులు ఇవ్వటం తగిన వ్యక్తిఅని వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా సాంబశివరావు దంపతులను అభిమానులు శిష్యులు ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో బడుగు వెంకటనారాయణ యండూరి మధుసూదనరావు మరదాప కోటేశ్వరరావు యనమల చెన్నకేశవులు యల్లాప్రగడ సీతాపతి,పొన్నపల్లి సత్యనారాయణ, జంజనం హేమశంకరరావు తదితరులు పాల్గొన్నారు.

## షష్టి ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్.



**కలిదిండి డిసెంబర్ 6 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా,కైకలూరు, నియోజకవర్గం,కలిదిండి మండలం పెద్దలంక గ్రామంలోని శ్రీ పార్వతి సమేత శ్రీ నాగేశ్వర స్వామి ఆలయం మరియు శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానాల్లో నిర్వహించిన భవ్యమైన షష్టి ఉత్సవాల్లో కైకలూరు శాసనసభ్యులు, ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్ డా. కామినేని శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా డా. కామినేని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. పెద్దలంక దేవస్థానాల ఆధ్యాత్మిక వైభవాన్ని ఆయన అభినందిస్తూ, షష్టి ఉత్సవాలు భక్తుల విశ్వాసాన్ని మరింత బలపరిచే పర్వాలు అని పేర్కొన్నారు. ఆలయ ఆర్చకులు ఆయనకు సాంప్రదాయరీతిలో ఆశీర్వచనాలు అందజేశారు.గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై పర్వదినాన్ని మరింత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు,స్థానిక ప్రజాప్రతినిధులు, టిడిపి,జనసేన కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.పెద్దలంక గ్రామం ఈ సందర్భంగా పండుగ వాతావరణంలో కళకళలాడింది.

# డా బి ర్ అంబేద్కర్ కు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నివాళులు



**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 06 (వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 70 వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంద్రకొండ అప్పారావు ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్ పాల్గొని డా బి ర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బొర్రా కిరణ్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారు కేవలం రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాదు, సామాజిక న్యాయ పోరాటానికి దిక్సూచి. కుల వివక్ష, అంటరానితనం వంటి సామాజిక రుగ్మతలను నిర్మూలించడానికి ఆయన జీవితాంతం చేసిన క ృషిని మనం ఎప్పటికీ మరువకూడదు అని పేర్కొన్నారు.మహిళలు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన రూపొందించిన రాజ్యాంగం ఈ దేశానికి గొప్ప సంపద అని కొనియాడారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా జీవించాలని, సమానత్వం, సోదరభావం అనే సిద్ధాంతాలను పాటించాలని కోరారు.అత్యున్నతమైన మైన పదవులలో వుంటన్నారంటే అది ఆయన పెట్టిన బిక్షే అని బొర్రా కిరణ్ అన్నారు.ఈ కార్యక్రమంలో అక్కల ప్రసాద్ ,రాగాల రాము,పోతురాజు థామస్ పాల్,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చేజర్ల భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యంగుల దినోత్సవం



**చేజర్ల డిసెంబర్ 06 (వార్తాప్రభ)** మండల కేంద్రములోని ఎంపీపీఎస్ చేజర్ల మెయిన్ పాఠశాలలో గల భవిత కేంద్రంలో శనివారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమం జరపడం జరిగింది.ఈ కార్యక్రమం లో ప్రథమ ఎంఈఓ శ్రీమతి జి.ఇందిరా ద్వితీయ ఎంఈఓ డిసి మస్తానయ్య ముఖ్య అతిథులుగా విచ్చేశారు.చేజర్ల కాంప్లెక్స్ జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం శ్రావణ్ ఎంపీపీఎస్ చేజర్ల మెయిన్ పాఠశాల హెడ్మాస్టర్ టి.మోహన్ మరియు గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ కే.లక్ష్మి జ్ఞానేశ్వరి గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్ మెహతాబ్ పాల్గొని దివ్యాంగుల దినోత్సవం గురించి క్లుప్తంగా ప్రభుత్వ సదుపాయాల గురించి పిల్లల తల్లిదండ్రులు వివరించడం జరిగింది.ఐఆర్పీలు షేక్ మస్తాన్ వలి మరియు సిహెచ్ సునీత ఐఈడీఎస్ షేక్ అన్సర్ భాష భవిత కేంద్రంలో జరిగే యాక్టివిటీస్ గురించి సర్వ శిక్ష అభియాన్ ద్వారా కల్పిస్తున్న సదుపాయాల గురించి వివరించడం జరిగింది.ఈ ప్రోగ్రాంలో దివ్యాంగుల అయిన పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. దివ్యాంగుల అయిన పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో పాల్గొన్న విజేతలకు బహుమతు అందించడం జరిగింది.పిల్లల తల్లిదండ్రులకు భోజనం ఏర్పాటుచేసిన దాతలను ఘనంగా సన్మానించడం జరిగింది.

# "ఆరోగ్యమే మహాభాగ్యం"....



**పెనుగంచిప్రోలు, డిశంబర్ 6( వార్త ప్రభ) :** సమాజంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలి, ఉన్నతంగా జీవించాలి అనే ఉన్నత ఆశయంతో విలువలతో కూడిన వైద్య సేవలు అందించుచున్న జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్దన్ ఆధ్వర్యంలో పెనుగంచిప్రోలు మండలం శివాపురం గ్రామంలో ఈరోజు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 455 మందికి వైద్య సేవలు అందించబడినవి.వారిలో కంటి వైద్య సేవలు పొందిన వారు 212 మంది,జనరల్ వైద్య సేవలు పొందినవారు 243 మంది,కంటి వైద్య సేవలు పొందిన వారిలో కంటి లోపములో ఉండి కళ్ళజోడుల అవసరమైన వారు 126 మంది ఉన్నారు.వారికి జయప్రద ఫౌండేషన్ వారిచే త్వరలో కళ్ళజోళ్ళు అందజేయబడునని నిర్వాహకులు తెలిపారు..చూపు మందగించి కంటిలో శుక్లములు ఉన్న 31 మందికి, పొరలు ఉన్న 14 మంది మొత్తం 45 మందికి శంకర్ నేత్రా చికిత్సలయం, విజయవాడ వారి వద్ద ఆపరేషన్ లు చేయబడునని పౌండేషన్ కో ఆర్గనేజర్ కట్టానరసింహ రావు తెలిపారు.షుగరు,బిపి,రక్త, పరీక్షలు 235 మందికి,హిమోగ్లోబిన్ (హెచ్ బి)పరీక్షలు 237 మందికి జరిపి అవసరమైన వారందరకు ఉచితంగా మందులు అందజేయబడినవి.ఈనాటి కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెరుకూరి జనార్దన్ రావు, చెరుకూరి వెంకటరమణ, చెరుకూరి బ్రహ్మయ్య, ఏలూరు వెంకటరమణ, జనసేన నాయకులు లగడపాటి శంకర్, లగడపాటి మోహన్రావు, చెరుకూరి నాగేంద్రబాబు, ఏలూరు శేషు, వివిధ హోదాలో ఉన్న గ్రామ నాయకులు, మరియుయమ్ యల్ హెచ్ పి, గ్రామ వీఏవోలు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, ఫౌండేషన్ వాలంటీర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరికి జయప్రద పౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్ధన్ ధన్యవాదాలు తెలియజేశారు.

# ఆల్ ఇన్ వన్ పుస్తకాలను వితరణగా అందించిన సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సభ్యులు





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ విద్యానగర్, కొత్తగూడెం ఆధ్వర్యంలో సభ్యులు డాక్టర్ పోటు రాఘవరావు, ప్రముఖ సీడ్స్ కంపెనీ రవి సీడ్స్ యజమాని మన్నేపల్లి రవి ఆర్థిక సహకారం తో శనివారం 82 మంది విద్యార్థులకు ఫైనల్ ఎగ్జామ్స్ ప్రిపరేషన్ కొరకు ఆల్ ఇన్ వన్ ప్రశ్నలు, జవాబులు బుక్స్ వితరణ చేశారు ఈ సందర్భంగా అధ్యక్షులు కొల్లు నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ హైస్కూల్ లో మేము 1965 నుండి 1971 సంవత్సరాలలో పదవ తరగతి వరకూ చదువుకున్నామని , ఆ అభిమానం తో ఈ హైస్కూల్ కు గతంలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించామని ఇకముందు కూడా మా శక్తి మేరకు సహాయసహకారాలు అందిస్తామని తెలియజేశారు. అనంతరం డాక్టర్ రాఘవరావు మాట్లాడుతూ మేము అందజేసిన ఈ బుక్స్ ఉపయోగించుకుని ప్రతి విద్యార్థి ప్రథమ శ్రేణిలో ఉత్తీర?త సాధించాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు నరసింహారావు వారి టీం ఉపాధ్యాయులు అందరూ దాతలకు క ృతజ్ఞతలు తెలియజేశారు. సీనియర్ సిటిజన్స్ ను శాలువాలతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో సభ్యులు ఉడుముల తిరుపతి రెడ్డి , ధర్మారావు , దండమూడి రవీంద్ర , హైకోర్టు లాయర్ శ్రీనివాసరావు, విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామపెద్దలు సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

మిట్టపల్లి సురేందర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన పాత్రికేయులు

## టి జె ఏ సంఘం నాయకులు పంతం సురేందర్,విజయేందర్ శ్యామ్



**తొర్రూర్ డిసెంబర్ 6 (వార్తా ప్రభ)** సినిమా గేయ రచయిత గాయకుడు మిట్టపల్లి సురేందర్ శనివారం తొర్రూరు పట్టణ కేంద్రానికి వచ్చిన సందర్భంగా అతనిని మర్యాదపూర్వకంగా కలిసిన టీజేఏ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్, నాయకులు పంతం విజయేందర్,వెలిశాల శ్యామ్ ఆయనను తొర్రూర్ లో కలిసి ఆత్మీయం గా పలకరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అసమానతలు అక్రమాలపై ఆయన కలం గళం వినిపిస్తూ సమాజాన్ని చైతన్య పరుస్తున్న మిట్టపెల్లి సురేందర్ ను అభినందించారు. అదేవిధంగా పాటమ్మ రాంబాబు , మరి కొంతమంది గాయకులను కలవడం అభినందనీయమన్నారు. ఈ గాయకులు మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని,వారు ఆకాంక్షించారు., నిరంతరం ప్రజల మధ్యలోనే ఉంటూ సినిమా పాటలురాస్తూ నిరంతరం వరవడితో ముందుకు సాగుతున్న వారిని ప్రశంసించారు. రాబోయే రోజుల్లో మిట్టపల్లి సురేందర్ తోపాటుఆయన అనుచర గాయకులు నవ సమాజ నిర్మాతలుగా ముందుకు సాగాలని వారు కోరారు.

# బాలికలు అన్ని రంగాలలో ముందుండాలి

**చీరాల ఎమ్మెల్యే మాల కొండయ్య**



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 06(వార్తా ప్రభ ప్రతినిధి):** నేటి ఆధునిక యుగంలో బాలికలు అన్ని రంగాలలో ముందుండాలని తెలిపారు ఆర్కే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ మరియు చీరాల ఎమ్మెల్యే మాల కొండయ్య. స్థానిక ఆర్కే ఇంజనీరింగ్ కళాశాల లో జేఎన్టీయూ కాకినాడ ఇంటర్ కాలేజ్ వాలీబాల్ ఉమెన్స్ టోర్నమెంట్ ను శుక్రవారం శనివారం నిర్వహించారు. కళాశాల కోశాధికారి మద్దులూరి గౌరీ అమర్నాథ్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ పోటీలలో యూనివర్సిటీ పరిధిలోని 20 కళాశాలల క్రీడాకారులు పాల్గొన్నారు. శుక్రవారం ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మరియు చీరాల ఎమ్మెల్యే మాల కొండయ్య పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో బాలికలు అన్ని రంగాలలో ముందుండాలని తెలిపారు. చదువుతోపాటు క్రీడలను కూడా రాణించాలని అన్నారు. క్రీడలలో రాణించడం ద్వారా భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు కూడా పొందవచ్చని అన్నారు. బాలికలు కష్టపడి చదువుకుంటే వారికి కావలసిన ప్రోత్సాహకాలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. ఈ పోటీలలో సెయింట్ ఆన్స్ చీరాల ప్రథమ స్థానం, సెయింట్ మేరీస్ చేబ్రోలు ద్వితీయ స్థానం, కంబైన్డ్ థర్డ్ శ్రీ విషు? భీమవరం తృతీయ స్థానం సాధించారు. వారికి బహుమతులు అందజేసి అభినందనలు తెలిపారు కొండయ్య. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామకృష్ణ? మాట్లాడుతూ చదువుతోపాటు విద్యార్థుల వికాసానికి కావలసిన కార్యక్రమాలు నిర్వాణకు కళాశాల యాజమాన్యం ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఆర్కే కళాశాలలో ఇలాంటి కార్యక్రమాల నిర్మాణతో విద్యార్థులలో నూతన ఉత్సాహం ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఎన్టీయూ కాకినాడ ఐ సి టి సెక్రటరీ డాక్టర్ జిపి రాజు,కళాశాల ఫిజికల్ డైరెక్టర్ యు శివశంకర్, వివి మురళి నాథ్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సాయి ఈశ్వరాచారి చేసిన త్యాగం చరిత్రలో నిలిచిపోతుంది.



**జవహర్ నగర్, డిసెంబర్ 06 (వార్తా ప్రభ)**తెలంగాణలో బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42% రిజర్వేషన్లు ఇస్తలేరని నిరసనగా ఆత్మబలిదానం చేసుకున్న మొట్టమొదటి అమరుడు సాయి ఈశ్వరాచారి చారికి జవహర్ నగర్ పరిధిలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర శనివారం బాలాజీ నగర్ బీసీల ఐక్యవేదిక అధ్యక్షులుసోమాచారీ అధ్యక్షతననివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, జవనగర్ మాజీ మేయర్ మేకల కావ్య, మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్,హాజరైమాట్లాడుతూ చరిత్రలో ఆయన త్యాగంమరువలేనిదనీ, రిజర్వేషన్లు రాలేదని యువకులు ఎవరు అధైర్య పడద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారులు, తాటికొండ శ్రీరాములుచారి, రంగుల శంకర్ నేత, కొండల్ ముదిరాజ్, కారింగుల రాజు గౌడ్, లింగాల సూరిబాబు, సోమ నరసింగరావు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి శనిగరం నరసింహ రజక, కోశాధికారిగా రేగోటి సురేష్ నేత , బీసీల ఐక్యవేదికఉపాధ్యక్షులు గొడుగు వేణు, మారోజు రమేష్ బాబు,పల్లె క ృష్ణ గౌడ్,కె, రాజు యాదవ్ , కార్యదర్శులు, కాసోజు,యాక చారిపాక దేవేందర్, వడ్డెర మల్లేష్, అశోక్ యాదవ్, గాలయ చారి, కర? కంటి పుల్లయ్య చారి, కాసోజు ఆంజనేయులు చారి. ఏ రాజు యాదవ్, కాసోజు రమేష్ చారి, ప్రచార కార్యదర్శి వజ్రోజు వెంకటాచారి, రాహ్మం చారి ,, బిజెపి పార్టీ జవహర్ నగర్ అధ్యక్షులు కమలాకర్ చారి, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు బండకింది ప్రసాద్ గౌడ్, జవహర్ నగర్ విశ్వబ్రాహ్మణజేఏసీగౌరవసలహాదారులు ,వెంకటరమణాచారి, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కోయాడ వెంకటేష్, విశ్వబ్రాహ్మణ సంఘం జేఏసీ కేకే చారి, విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి దిగోజు బ్రహ్మచారి, ముత్తుస్వామి కాలనీ వీరబ్రహ్మేంద్రస్వామి గుడిఅధ్యక్షులు ఆకునూరి నగేష్, అంబేద్కర్ విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీరాములు, బీ.జె.ఆర్,నగర,విశ్వబ్రాహ్మణసంఘం,రామాచారి ఆదర్శనగర్ విశ్వబ్రాహ్మణ సంఘం రమేష్ చారీ, ప్రధాన కార్యదర్శి నవీన్ చారి, చేతి వృత్తిదారుల సంఘం లింగాచారి, విశ్వబ్రాహ్మణ హక్కుల సాధన సమితి సీనియర్ నాయకులు సాగర్ చారి, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ రూపకర్తకు ఘన నివాళి

**జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ.**





**జవహర్ నగర్ డిసెంబర్ 06: (వార్తా ప్రభ)** ఆధునిక భారతదేశ చరిత్రలో అంబేద్కర్కు అత్యంత ప్రాముఖ్యం ఉంది. దేశ జనాభాలో పది శాతం ఉన్న అగ్రవర్ణాల వారు, తొంభైశాతం ఉన్న అణగారిన వర్గాల ప్రజల మెడళ్లకు బానిస సంకెళ్లు వేసి తరతరాలుగా వారితో వెట్టిచాకిరీ చేయించుకున్నా రు. స్వాతంత్ర్యానంతరం ఇలాంటి పరిస్థితులను రూపుమాపి, దేశ సామాజిక, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక పరిస్థితులను సరిసమానం చేసేందుకు క ృషి చేసిన వ్యక్తి డా. బీఆర్ అంబేద్కర్ అని జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షుడు ఎండి పాషా మియా అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని జవహర్ నగర్ ముస్లిం వెలేఫేర్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం చెన్నాపురం దేవేందర్ నగర్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకొని ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి వందనం సమర్పించి ఘననివాళులర్పించారు. అనంతరం కమిటీ అధ్యక్షులు ఎండి పాషా మియా, కార్యదర్శి టి. కలేషా మాట్లాడుతూ, వెనుకబడిన వర్గాలపై మైనారిటీలపై దాడులు దౌర్జన్యాలు తగ్గకపోగా ఇంకాపెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు.దళిత కుటుంబంలో జన్మించి, ఎన్నో కష్టాలు పడి, పోరాటాలు, త్యాగాలు చేసి భారత రాజ్యాంగం అనే గ్రంథాన్ని రచించిన ఒక విశిష్ట సంఘ సంస్కర్త'గా మాత్రమే నేటి పాలకులు అంబేద్కర్ను పరిమితం చేశారు.కానీ, అణగారిన వర్గాలకు ఏ లక్ష్యాలను సాధించుకో వాలని చెప్పాడన్నారు. అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత, గొప్ప సంఘ సంస్కర్త మాత్రమే కాదు. సాంఘిక సంక్షేమ హాస్టళ్లు, ఉచిత స్కాలర్ షిప్‌లు, రిజర్వేషన్లు అంత కంటే కాదు ,అంబేద్కర్ సమానత్వాన్ని కాంక్షించారు. జనాభాలో పదిశాతం ఉన్న అగ్రవరా?లకు, తొంభైశాతం ఉన్న అణగారిన వర్గాలకు మధ్య ఒక స్పష్టమైన సైద్ధాంతిక గీత గీశారు. అసమానతలను పెంచి పోషించాలనుకునే అగ్రవర? సమాజానికి%–% సమస మాజం, ప్రజాస్వామ్య, గణతంత్ర విలువలు కావాలనుకునే అణగారిన సమాజానికి మధ్య 'సామాజిక రాజకీయ సాంస్క ృతిక' భావజాల పోరాటం చేశారు. భారత ప్రజలందరి మధ్యా 'స్వేఛ, సమానత్వం, సోద రభావం, ప్రజాస్వామ్య, గణతంత్ర' భావాలు విరజిల్లాలని కలలుగని, ఆయా అంశాలను రాజ్యాంగంలో పొందుపరిచాడు. ఒకపక్క బ్రిటిష్ పాలకులపై రాజీపడని స్వాతంత్ర్య పోరాటం సాగిస్తూనే, మరోపక్క నాటి అగ్రవర? నాయకులతోనూ అంతే స్థాయిలో తీవ్ర పోరాటం చేశాడు. స్వాతంత్ర్యానంతరం అగ్రవరా?ల వారే పాలకులై, అణగారిన వర్గాలను బానిసలుగా మార్చకూడని భావించాడు. అంబేద్కర్ అంతటి విశాల భావాలు ఉన్నవాడు కాబట్టే ఆయన జయంతిని జ్ఞాన దినోత్సవంగా జరుపుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో బహుజన రక్షణ సమితి మహమ్మద్ జావేద్ పాషా, ఇప్పు షేక్షావలి, జర్నలిస్టు కొన్నే వేణు, పెరిక సునీత, మహమ్మద్ జమాల్, మొహమ్మద్ మోహిత్, సోహెల్, మహమ్మద్ షా, షేక్ సలీం, షఫీ, యాసిన్, ఇమ్రాన్, వహీద్, నాజిల్, మల్సూర్ బేగం, పద్మ, నందిని, రూప, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డా: బి.ఆర్.అంబేద్కర్ కు ఘన నివాళి

**ఎంపీడీవో కార్యాలయంలో చిత్రపటానికి పూలమాల వేసిన... చేజర్ల ఎంపీపీ తూమాటి**



**చేజర్ల డిసెంబర్ 06 (పార్తాప్రభ)** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని చేజర్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తూమాటి విజయభాస్కర్ రెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో బహుజనుల అభివ ృద్ధికి తోడ్పడిన గొప్ప వ్యక్తులలో అంబేద్కర్ మొదటి వరుసలో ఉన్నారని తెలిపారు.అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు క ృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏవో విజయలలిత కార్యాలయ సిబ్బంది దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 6 (వార్తాప్రభ):**మాదాపూర్ లోని శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం మైసూర్ నుండి విచ్చేసిన భరతనాట్య గురువులు డాక్టర్ పద్మశ్రీ శిష్య బ ృందం భరతనాట్య ప్రదర్శనలో ప్రభో గణపతి,హరికుండియా,మైసూర్ జతి,ఈషనే కైలాసవాసరేయ్, సుందర మోహన,త్రిమాత కౌతం,దేవం ^మా,కంజదళయాదాక్షి,శ ృంగారపురాధీశ్వరి,శ్రీమన్నారాయణ,నరయఉగణపతి,భాగ్యదా లక్ష్మి అంశాలను షామిత,లీల,సనవి శ్రీనివాస,మనస్వి,ధాత్రి,క ృషిక,ఆద్య,ఇంచారా మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# అయ్యప్ప స్వామి కృపతో ప్రతి భక్తుని జీవితంలో వెలుగు నిండాలి

**: బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కొంపల్లి, డిసెంబర్ 6, (వార్తాప్రభ) :** కొంపల్లి మున్సిపాలిటీ పరిధి గజానన అపార్ట్మెంట్స్ నందు నిర్వహించిన అయ్యప్ప మహపడిపూజ కార్యక్రమానికి శనివారం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ఇంద్రియాలను నిగ్రహించుకొని అయ్యప్ప స్వాములు మండల రోజుల పాటు నిర్వహించే కఠిన దీక్షలలో అయ్యప్ప దీక్ష ఒకటని, అయ్యప్ప స్వామి దయతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ పూజారి వసంత లక్ష్మణ్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు సంగీతా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**గన్నవరం, డిసెంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విద్యుత్ లైన్లు మరమ్మతు నిమిత్తం గన్నవరం సెక్షన్ పరిధిలో మెయింటినెన్స్ వర్క్ నిమిత్తం సరఫరా నిలిపివేయబడును.. రేపు అనగా డిసెంబర్ 7,ఆదివారం ఉదయం 08:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:00గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీ సి పి డి సి ఎల్ గుణదల కార్యనిర్వాహక ఇంజనీర్ హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ఉండని ప్రాంతాలు శ్రీనగర్ కాలనీ మొత్తం, విద్యానగర్,గాంధీ బొమ్మ సెంటర్,గౌడ్ పేట, వీనస్ బజార్, శాంతి థియేటర్ ఏరియా, మెయిన్ రోడ్ మొత్తం, బుద్ధవారం రోడ్డు, మదర్ తెరిసా కాలనీ, సుబ్బారావు నగర్ ఆ ప్రాంతాలలో సరఫరా నిలిపి వేయబడును కావున గ ృహ వినియోదారులు, వ్యవసాయ వినియోగదారులు, వ్యాపార వినియోగదారులు,పరిశ్రమ వినియోగదారులు అందరూ సహకరించగలరని వారు కోరారు

# ఆటపాకలో వైఎస్ఆర్సీపీ కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమం



**కైకలూరు డిసెంబర్ 6 (వార్తా ప్రభ)** కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయాలనే ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి "సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం రచ్చబండ" కార్యక్రమం కైకలూరు మండలం ఆటపాక గ్రామంలో విజయవంతంగా జరిగింది. ఏలూరు జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు, కైకలూరు మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు సూచనల మేరకు, మండల పార్టీ అధ్యక్షుడు సింగంశెట్టి రాంబాబు (రాము) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో కైకలూరు టౌన్ పార్టీ అధ్యక్షుడు సమయం ఆంజనేయులు (అంజి), మండల ఉపాధ్యక్షుడు పెంట అనిల్ కుమార్, రాష్ట్ర మైనారిటీ విభాగ కార్యదర్శి ఎం.డి. గాలిబ్ బాబు, జిల్లా మేధావులు విభాగ ప్రధాన కార్యదర్శి పంజా రామారావు, ఆటపాక ఎంపీటీసీ సభ్యులు తమ్మిశెట్టి లక్ష్మీ, తమ్మిశెట్టి పద్మారావు పాల్గొన్నారు.అలాగే జిల్లా ప్రచార విభాగ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కన్నా రమేష్, సింగంశెట్టి లక్ష్మీ నరసింహారావు, బూత్ కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పంజా నాగు, మండల బీసీ విభాగ అధ్యక్షుడు మారగాని రంగారావు (బద్రి), కన్నా బాబు, కన్నా రామయ్య, పులి రాము, కసెట్టి సత్యనారాయణ (పాము), రాజులపాటి చిరంజీవి, కన్నా ఫణి, సిద్ధ బత్తుల శ్రీరామ్ మూర్తి, పెచ్చేటి పెద్దిరాజు, పత్తి శీను, రాజులపాటి నాగలక్ష్మి, తోట రమాదేవి, యన్నం దుర్గా తదితరులు పాల్గొన్నారు.గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై సంతకాల సేకరణలో చురుకుగా పాల్గొన్నారు.

# 193 మందికి కళ్ళ జోళ్ళు పంపిణీ



**పెనుగంచిప్రోలు, డిశంబర్ 6( వార్త ప్రభ)** జయప్రద పౌండేషన్ ఆధ్వర్యంలో పెనుగంచిప్రోలు లో 193 మందికి కళ్ళజోళ్ళు పంపిణీ జరిగింది. ఆపరేషన్ చేయించుకున్న వారికి కళ్ళజోళ్ళు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి సతీష్, మాజీ ఎంపీటీసీ కాకాని బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కు నివాళులర్పించిన బార్ సభ్యులు



**నందిగామ,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగా రచన సంఘం అధ్యక్షులు, న్యాయ కోవిదుడు, భారతరత్న, స్వర్గీయ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా నందిగామ బార్ అసోసియేషన్ హాల్లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు తో ఘనంగా నివాళులు అర్పించారు. బార్ అసోసియేషన్ న్యాయవాదు లు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు నంద్రు బాబు విద్యాసాగర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవా దులు మాట్లాడుతూ ప్రపంచ మేధావి అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాలు, భావి తరానికి పునాదులు వంటివని ఏర్కొన్నారు. ఆయన గురించి ఎంత చెప్పినా తక్కువేనని ప్రపంచ మేధావుల్లో ఒక మేధావిగా గుర్తింపు పొందిన మహోన్నతమైన వ్యక్తి అని, అటువంటివారు మన భారతదేశం లో పుట్టటం చాలా గొప్ప విషయమ ని, మన దేశానికి దిశ దశ నిర్దేశం చేసిన గొప్ప మహనీయుడని, ప్రపంచ దేశాలు మేధావులు మెచ్చిన గొప్ప వ్యక్తి అని, ఆమహనీయుని యొక్క ఆశయాలను భారతీయు లందరూ వారి విశిష్ట సేవలను గుర్తుంచుకొని వారి ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో బార్ ప్రధాన కార్యదర్శి అద్దంకి మణిబాబు,ఉపాధ్యక్షులు వరద బోయిన విజయకుమార్, స్పోర్ట్స్ అండ్ కల్చర్ గుగులోతు రామారావు, లైబ్రరీ అండ్ షేక్ ఆజాద్, బార్ సీనియర్ కౌన్సిల్ చావలి సాంబశివరావు, చిరుమామిళ్ల శ్రీనివాసరావు, టీవీ సంగమేశ్వర శర్మ,చెరుకుమెల్లి రామారావు పెసరమెల్లి సురేష్, కొనకంచి శ్రీనివాసరావు, ఆకుల సత్యనారాయణ,కొమ్మినేని మౌళేశ్వరరావు, షేక్ దాదా హుస్సేన్, షేక్ సైదా, షేక్ దాదాసాహెబ్, వేల్పుల స్వామి,గుర్రాల వెంకటరత్నం,యరగని వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణే అంబేద్కర్‌కు ఘన నివాళులు







**రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా శనివారం పట్టణంలో ఆయనకు ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణే అంబేద్కర్‌కు అసలు నివాళి అన్నారు.**

**గుడివాడ,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమాలు శనివారం పట్టణంలో ఘనంగా జరిగాయి. నెహ్రూ చౌక్ సెంటర్లో జరిగిన అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాల్లో గుడివాడ, పామర్రు, పెడన ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, వర్ల కుమార్ రాజా, కాగిత కృష్ణ ప్రసాద్, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించిన ఎమ్మెల్యే కూటమి నేతలతో కలిసి జోహార్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం వెనిగండ్ల రాము మాట్లాడుతూ యావత్ భారతదేశాన్ని కలిపి ఉంచే పేరు అంబేద్కర్ అని అన్నారు. ప్రపంచంలోనే అతి గొప్ప పెద్ద రాజ్యాంగాన్ని రచించి ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జి బూరగడ్డ శ్రీకాంత్, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, టిడిపి నాయకులు లింగం ప్రసాద్, కంచర్ల సుధాకర్, చేకూరు జగన్మోహన్రావు, డాక్టర్ గోర్జి సత్యనారాయణ, పంద్రాజు సాంబయ్య, కనకాంబరం, వసంతవాడ దుర్గారావు, సయ్యద్ జబీన్, గద్దం ప్రకాష్ దాస్, వడ్డాది నాగరాజు, కంచనపల్లి సుబ్రహ్మణ్యం, దాసు శ్యాంకుమార్, సింగాల రాధాకృష్ణ, డేవిడ్, భవాని, మెరుగు మోజెస్, దేవరపల్లి కోటి, నేరుసు కాశి, మహమ్మద్ రఫీ, లోయ విజయ్, మహేష్, వేశపోగు ఇమ్మానుయేలు, జనసేన నాయకులు కోన కేశవ్, కొడమల గంగాధర్, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ అథారిటీ కమిటీ సభ్యులు రామిదేని వేణుబాబు తదితరులు పాల్గొన్నారు.

**గుడివాడ జనసేన నేత సందు పవన్ ఆధ్వర్యంలో.. :** గుడివాడ పట్టణ నెహ్రూ చౌక్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి గుడివాడ జనసేన నేత సందు పవన్..! ఆధ్వర్యంలో పూలమాలు వేసి నివాళులర్పించిన జనసేన నేతలు.. తొలుత భారతరత్న అంబేద్కర్ విగ్రహానికి కూటమి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సందు పవన్ మాట్లాడుతూ దేశ ప్రజలు ఆనందంగా సంతోషంగా జీవిస్తున్నారంటే అది అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే కారణమని.. నేటికీ అంబేద్కర్ చనిపోయి 69 సంవత్సరాలు గడుస్తున్న ఆయన ఎప్పటికీ చిరస్మరణీయులను అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు సిద్ధాంతాలు ఉనికిపుచ్చుకున్న వ్యక్తి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌ని అంబేద్కర్ ఆశయ సాధన కోసం జనసేన పార్టీ, కూటమి ప్రభుత్వం ఎప్పుడు కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి కొడమల గంగాధరరావు, పట్టణ నాయకులు గాడి కిరణ్, సయ్యద్ నజీర్, కొల్లూరి కిరణ్, బురిడీ శాంతి నాయుడు, ఏరా దామోదర్ రావ్, ఉరుపుల శ్రీను, శీతాల రామకృష్ణ, భాగ్య సుమంత్, పిరమల శ్రీనాథ్, పట్టణ వీర వీర మహిళలు సీతాల సుభాషిని, జడిమేను కనకదుర్గ తదితరులు నివాళు లర్పించారు.

**భాజపా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు దేవరపల్లి చిన్న ఆధ్వర్యంలో.. :** గుడివాడ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు దేవరపల్లి వెంకటేష్ (చిన్న) ఆధ్వర్యంలో టిట్కో కాలనీలో భారతీయ జనతా పార్టీ జెండా దిమ్మ వద్ద, అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అనంతరం నెహ్రూ చౌక్ సెంటర్లోని అంబేద్కర్ గారి యొక్క విగ్రహం వద్ద కూడా ఆయనకు ఘనంగా నివాళులర్పించి పూలమాలలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి రైల్వే స్టేషన్ డెవలప్మెంట్ బోర్డ్ మెంబర్ యర్రపోతు అర్జున్, నందివాడ మండల బిజెపి అధ్యక్షులు వాసుపల్లి రాంప్రసాద్, కృష్ణాజిల్లా విశ్వ కర్మ కౌశల్య యోజన కన్వీనర్ గానుగుల రాజా, బిజెపి నాయకులు కటకం తిరుపాల్ గుప్తా, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ప్రచారక్ కొయ్యన శ్రీనివాస్, మరియు జనసేన నాయకులు షేక్ కరీం, భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా, యువమోర్చా నాయకులు చంటి, భాను అనిల్, నితిన్, శశి, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శం



**గుడివాడ,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ది గుడివాడ మహిళా వాకర్స్ అసోసియేషన్ వారీ ఆధ్వర్యంలో సభ్యులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు ఎం. దీవెన మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగానికి రూపం ఇచ్చి, అణగారిన వర్గాల కోసం తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సెక్రటరీ వి. ప్రతిమ, ట్రజరర్. ఎం. కృష్ణ కుమారి, సభ్యులు శాంతి, సునీత, మణి మరియు వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేసిన యశ్వంత్ ఎడ్యుకేషన్ సొసైటీ

- మెటీరియల్స్ పంపిణీ చేస్తున్న డాక్టర్ మొర్రి. పిచ్చయ్య



**గిద్దలూరు,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** కొమరోలు మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అల్లీనగరంలో స్టడీ మెటీరియల్స్ పంపిణీ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయినీరాలు పద్మజ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా కొమరోలు మండల విద్యాశాఖ అధి కారి-2 వెంకటరత్నం హాజరయ్యారు. పాఠశాలలో చదువుకున్న 10వ తరగతి విద్యార్థులకు ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ తయారు చేసిన స్టడీ మెటీరియల్స్ ను యశ్వంత్ ఎడ్యుకేషన్ సొసైటీ గౌరవ అధ్యక్షులు డాక్టర్ మొర్రి.పిచ్చయ్య తన సొంత నిధుల నుంచి ఖర్చు చేసి పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యార్థులు పరీక్షలు వ్రాసేటప్పుడు తీసుకోవాల్సిన మెలకువలను మండల విద్యాశాఖ అధికారి తెలియజే శారు. ఈ సందర్భంగా హిందీ టీచర్ పిచ్చయ్య మాట్లాడుతూ విద్యార్థు లు ఈ మెటీరియల్ ఉపయోగించుకొని అత్యధిక మార్కులు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలలో పాఠశాల సిబ్బంది జనార్ధన రాజు, చంద్రమోహన్, కృష్ణ మూర్తి, శివరామ్ తదితరులు పాల్గొని పిచ్చయ్య ను అభినందించారు.



శనివారం ఉదయం జనసేన పార్టీ కార్యాలయంలో గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ ఆదేశాల మేరకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 69వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రూరల్ మండల అధ్యక్షుడు ఇంటూరి గజేంద్ర మరియు దొండపాడు జనసేన నాయకుడు కాకి బాబ్జి, పట్టణ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు వేమూరి త్రినాథ్, పట్టణ ప్రధాన కార్యదర్శి సాయన రాజేష్, షేక్ మీరా షరీఫ్, వై శ్రీనివాస్ రావ్, సుంకర వెంకట్, లోయ రాజా, నాగయ్య, కొండల రావు, కాసిరెడ్డి ప్రసాద్, వీర మహిళలు పడాల సౌమ్య, గేదెల కళ్యాణి, కల్పన, నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

**-గుడివాడ,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :**

## అంబేద్కర్ ఆశయాల సాధనే లక్ష్యంగా.. కొడాలి నాని ఆధ్వర్యంలో ముందుకు సాగుతాం

- వైయస్సార్సీపి కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం.. చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన నాయకులు..



**గుడివాడ,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** రాజ్యాంగ రూపకర్త, భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి కార్యక్రమాన్ని రాజేంద్రనగర్ లోని వైఎస్సార్ సి.పి. కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశంలోని అన్ని రాష్ట్రాల్లో అంబేద్కర్ రాజ్యాంగం నడుస్తుంటే.. మన రాష్ట్రంలో మాత్రం ఆ పరిస్థితి లో లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలపై దాడులు పెరిగాయని ఆరోపించారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి కూటమి ప్రభుత్వం తూట్లు పొడుస్తోందని ఆక్షేపించారు. 2019 ఎన్నికల్లో జగన్మోహన్రెడ్డికి అండగా నిలిచిన ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను కూటమి ప్రభుత్వం అణగదొక్కాలని చూస్తోందని, వైఎస్సార్ సీపీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. తమ నాయకుడు జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో, అంబేద్కర్ ఆశయాల సాధనే లక్ష్యంగా తామంతా కృషి చేస్తామని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షు డు గొర్ల శీను, జిల్లా అధికార ప్రతినిధి ఎంవి నారాయణరెడ్డి, పాలేటి చంటి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మట్ట జాన్ విక్టర్, వైకాపా రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మెండా కిరణ్, తులమిల్లి ఏషయ్య, గంట శీను, జ్యోతుల సత్యవేణి, కొంకతల ఆంజనేయ ప్రసాద్, చుండూరు శేఖర్, గొళ్ళ రామకృష్ణ, బాబి, సమోసాల నాని, తోట రాజేష్, జ్యోతుల మణికంఠ, జోషి, కందుల నాగరాజు, పేయ్యల ఆదాము, రమీజా, సురేఖ, ఎస్.కె అలీ సాహెబ్ (బాజీ), కాకొళ్ళు ప్రసాద్, మామిళ్ళ ఎలీషా, జీఎస్టీ భాష, ఖాదర్ బేగ్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కోదండ రామాలయంలో వార్షిక ధనుర్మాస ఉత్సవరాట ప్రతిష్ట..



**గుడివాడ,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** ఓల్డ్ మున్సిపల్ కార్యాలయ సెంటర్లో గల శ్రీ కోదండ రామాలయంలో 81 వ వార్షిక ధనుర్మాస ఉత్సవాల రాట ప్రతిష్టా పూజా కార్యక్రమాలు శనివారం శాస్త్రోక్తంగా జరిగాయి. వేద పండితుడు శ్రీకాంత్ మంత్రోచ్ఛరణల మధ్య దేవస్థానం కమిటీ పెద్దలు భక్తులు ఉత్సవరాటను ప్రతిష్టించారు. ఈ సందర్భంగా దేవస్థాన కమిటీ పెద్దలు మాట్లాడారు. లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని కాంక్షిస్తూ గత 80 ఏళ్లుగా శ్రీ కోదండ రామాలయంలో పెద్ద ఎత్తున ధనుర్మాస ఉత్సవాలు జరుగుతాయన్నారు. మన సాంప్రదాయ కళాకారులను ప్రోత్సహిస్తూ, నిర్వహించే ఉత్సవాల్లో భక్తులు పట్టణ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కమిటీ పెద్దలు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ లంకదాసరి ప్రసాదరావు, దేవస్థాన కమిటీ అధ్యక్షుడు డొక్కు రాంబాబు, లారీ ఓనర్ అసోసియేషన్ అధ్యక్షుడు గుత్తా చంటి, కార్యదర్శి రాయపురెడ్డి ప్రసాద్, అసోసియేషన్ పెద్దలు మెరుగుమాల రామకృష్ణ, పోలగాని కృష్ణ, భక్తులు, దేవస్థాన పరిసర ప్రాంతాల వ్యాపార వాణిజ్య సముదాయాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ అధ్వర్యంలో డా.బి.ఆర్.అంబేద్కర్ కి నివాళులు

**మైలవరం,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** జనసేన పార్టీ మైలవరం మండల అధ్యక్షులు శీలం బ్రహ్మయ్య ఆధ్వర్యంలో శనివారం మైలవరం పట్టణంలో భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ 69వ వర్ధంతి నిర్వహించారు.ఈ సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జనసేన నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు,బలహీన,వర్గాల ప్రజల కొరకు పాటుపడిన కృషిని స్మరిస్తూ కులాల, మతాల మధ్య విభేదాలు లేకుండా మనమంతా ఒక్కటే ప్రజలంతా ఒక్కటే అని చాటి చెప్పిన మహనీయుడని కొనియాడారు. ఆయన రచించిన రాజ్యాంగం వలన భారతదేశంలోని ప్రజలందరూ ఆత్మగౌరవంతో బ్రతుకుతున్నారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రెడ్డిగూడెం మండల అధ్యక్షులు చాపలమడుగు కాంతారావు,జనసేన నాయకులు కూసుమంచి కిరణ్ కుమార్,చంద్రాల



మురళీకృష్ణ,మేరుగ నాగేశ్వరరావు(నాని), తమ్ముంద్రు నవీన్,దాసరి శశి కుమార్,కరెడ్ల మధుబాబు,మల్లారపు శివ, శ్రీపాలశెట్టి వీరబాబు, మోదుగ ప్రవీణ్,చింతిరాల వంశి,చాట్ల ప్రణీత్,చింతకింద నాగరాజు, పల్లెపాము చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు అభినందనీయం.. డిఎస్పీ ధీరజ్ వినీల్

- 250 మంది విద్యార్థులకు స్టడీ మెటిరియల్ ఉచితంగా అందజేసిన బండి గోవర్ధనరావు..



**గుడివాడ,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** తల్లిదండ్రులను పట్టించుకోని ఈ రోజులలో బండి గోవర్ధనరావు తన తండ్రి కృష్ణమూర్తి జ్ఞాపకార్థం 250 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించడం అభినందనీయమని డియస్పి ధీరజ్ వినీల్ అన్నారు. శనివారం స్థానిక ఏజికె ఉన్నత పాఠశాలలో విశ్రాంత ఉపాధ్యాయుడు బండి గోవర్ధనరావు అధ్వర్యంలో మున్సిపల్, ఎయిడెడ్ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న ఎస్సీ, ఎస్టీ బాలబాలికలకు ఉచితంగా స్టడీ మెటిరియల్‌ను 2టౌన్ సిఐ హనీష్‌తో కలసి డియస్పి ధీరజ్ వినీల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బండి గోవర్ధనరావును ప్రతి ఒక్కరు అదర్శంగా తీసుకుని తల్లిదండ్రుల జ్ఞాపకార్ధం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డు టీచర్ ఎం. ఫ్రాంచిస్, శ్యామ్ ప్రసాద్, కె. మహేష్, ఆర్.రాజు, పాఠశాల హెచ్‌ఎం డి. నరేంద్రబాబు, పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## టిడిపి వైసిపి ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాలు



**విస్సన్నపేట,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో టిడిపి వైసిపి పార్టీ ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. పూలమాలలతో నివాళులర్పించారు. వైసిపి పార్టీ తరపున జడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వర్జడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి, వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు ఓలేటి దుర్గారావు, లీగల్ సెల్ జిల్లా కార్యదర్శి శిరసాని ప్రకాష్, గద్దల మల్లయ్య, టిడిపి పార్టీ ఆధ్వర్యంలో మండల టిడిపి అధ్యక్షులు రాయల సుబ్బారావు, తిరువూరు ఏఎంసీ వైస్ చైర్మన్ కుక్కడపు వెంకట నాగేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు కొంగల శ్రీనివాసరావు, ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు అనుమోలు శివ బాజీ, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## హనుమాన్ జంక్షన్ లో వై ఎస్ ఆర్ సి పి కోటి సంతకాల సేకరణ



**హనుమాన్ జంక్షన్,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా బాపులపాడు మండలం హనుమాన్ జంక్షన్ లో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా బాపులపాడు మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో సంతకాల సేకరణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నక్క గాంధీ, ఎంపీపీ వై నగేష్, జడ్పిటిసి కొమరవల్లి గంగాభవాని, కన్వీనర్ అవిరినేని శేషగిరిరావు, కొమరవెల్లి కిరణమూర్తి, చిన్నాల గణేష్, కోడేబోయిన బాబి, గూడవల్లి సుధాకర్, యువజన విభాగం అధ్యక్షుడు మద్దాల కిన్ను, పడకలవీర్రాజు , నన్నపనేని చలపతిరావు, మరీ, రాంబాబు తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ రాష్ట్ర సహాయ కార్యదర్శి భీమిరెడ్డికి ఘన సన్మానం



**విస్సన్నపేట,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో మండల వైసీపీ అధ్యక్షులు ఓలేటి దుర్గారావు గృహ ప్రాంగణంలో ఆయన అధ్యక్షతన రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సహాయ కార్యదర్శి భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డికి సుగంధ పరిమళాలు వెదజల్లే పూలదండలతో పట్టు శాలవాలతో గణ సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీపీ రెడ్డి శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వర దంపతులు, పట్టణ వైసిపి అధ్యక్షులు ఎన్.వి కుటుంబరావు,జిల్లా నాయకులు ప్రకాష్ అనసాని లాలయ్య, లక్ష్మయ్య జయరాజు, గొర్రె లాజర్, జయకర్, సాంబయ్య ఏకే రావు దస్తగిరి ఎస్ శ్రీను, షరీఫ్ బాజీ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు నివాళులర్పించిన డిపిఓ లావణ్య



**విస్సన్నపేట,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో భాగంగా డిపిఓ లావణ్య ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిఎల్ డివో వెంకటరమణ, ఎంపీడీవో చిన్న రాట్నాలు, డిప్యూటీ ఎంపీడీవో శివకుమార్, ఈవో హరికృష్ణ కుమార్ తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## గచ్చిబౌలి కార్పొరేటర్ కి నేతాజీ నగర్ కాలనీ సమస్యలను విన్నవించిన కాలనీ అధ్యక్షులు "భేరి"



**హైదరాబాద్,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీ అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్ విన్నపం మేరకు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి జిహెచ్ఎంసి అధికారులు ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ సిబ్బంది ద్వారా కాలనీలో నెలకొన్న సమస్యలను పర్యవేక్షించారు. వివిధ సమస్యలను త్వరలోనే పూర్తి చేస్తామని, అలాగే సీసీ రోడ్డు అండ్ డ్రైనేజీ త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.కాలనీలో నెలకొన్న సమస్యలకు మౌలిక వసతులకై కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కి దగ్గరుండి కాలనీలో వీధి వీధి తిరుగుతూ అన్ని సమస్యలను కాలనీ అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ వివరించారు. ఈ సందర్భంగా అన్ని సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కి భేరి ధన్యవాదాలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు రాయుడు, రవి నాయక్, తెలుగు సుభాష్ ముదిరాజ్, సాయిబాబా ఆలయ ప్రధాన అర్చకులు జోషి రాఘవేంద్ర శర్మ,, మహిళలు రాధా రాణి రెడ్డి, చిట్టెమ్మలాల్ రెడ్డి, బేరి శ్రీనివాస్ యాదవ్, రాజు, శంకరయ్య, జోసఫ్, నాగరాజు, జిహెచ్ఎంసి సూపర్వైజర్ లక్ష్మణ్, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ చరణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వివక్ష లేని గౌరవం సేవలు అందించడమే నిజమైన నివాళి

**-జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్య కుమారి**



**కాకినాడ,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :**రోగులకు వివక్ష లేని గౌరవంతో కూడిన సేవలు అందించడమే నిజమైన నివాళి అర్పించారు అని కాకినాడ జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్య కుమారి అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జీజీహెచ్ ప్రాంగణంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సమానత్వం, హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడని ఆయన చూపిన రాజ్యాంగ విలువలు నేటికీ ప్రతి సంస్థకు, ముఖ్యంగా ఆరోగ్య రంగానికి,మార్గదర్శకం అన్నారు. జీజీహెచ్ లో సేవలు పొందుతున్న ప్రతి రోగి సమానంగా, వివక్ష లేకుండా,గౌరవంతో సేవలు పొందాలి. అదే అంబేద్కర్ ఆశయాలకు నిజమైన నివాళి ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ అండ్ అడ్మినిస్ట్రేటర్ శ్రీధర్ సిఎస్ ఆర్ ఎం లో డాక్టర్ కోమల,డిసిఎస్ఆర్ఎంవో డా. మేహార్, ఎండి రమణమ్మ ,ఏవో శేషేంద్ర శర్మ , నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్ 2 ఫ్లోరెన్స్, తదితరులు పాల్గొన్నారు.

## విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యం

–వైసీపీ నేత కుంచే రమణారావు




**అమలాపురం,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని విద్య ద్వారానే ఆర్థిక అసమానతలు తొలగుతాయని విద్యకు పేదరికం అడ్డుకాదని ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావాలని అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసీపీ సీనియర్ నాయకుడు,గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు అన్నారు.కాట్రేనికోన మండలం కాట్రేనికోన పంచాయతీ రామస్వామితోట కు చెందిన నల్లా దినేష్ కుమార్ కుమారుడు నల్లా వీర మనోహర్ ఆరవ తరగతి కాట్రేనికోన శ్రీవాణి కాన్వెంట్ లో చదువుతున్నాడు. చదువు కొనసాగించేందుకు ఆర్థిక ఇబ్బందులు పడుతుండగా విషయం తెలుసుకున్న రమణారావు వీర మనోహర్ చదువు కొనసాగించేందుకు ముందుకు వచ్చారు. ఈ నేపథ్యంలో శనివారం అమలాపురం గుడ్ సీడ్ ఫౌండేషన్ కార్యాలయం లో వీర మనోహర్ చదువు కొనసాగించేందుకు రమణారావు రూ. 15 వేలు చెక్కును తల్లి నల్లా మహాలక్ష్మి కి ఇచ్చారు. ఆర్థిక సాయం అందజేసారు. చదువును ప్రోత్సహిస్తున్న రమణారావుకు ఈ సందర్భంగా వీర మనోహర్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు పినిపే జయరాజ్,నక్కా సంపత్,సరెళ్ల రామకృష్ణ,అంజి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ రాజ్యాంగంలో ఉన్న ప్రతి అక్షరంలో జీవించి ఉన్నాడు



**తిరువూరు,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** తిరువూరు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి ఆయన మన మధ్య లేకపోయినా ఈ దేశానికి అందించిన రాజ్యాంగం రచనలో ప్రతి అక్షరములో ఆయన జీవించే ఉన్నాడు భారతావనికి అతి బలమైన ప్రతిష్టమైన మార్పు లేనిది మార్చలేనిది రాజ్యాంగం అందించి ప్రపంచ దేశాలలో భారతదేశ కీర్తిని రాజ్యాంగ రచనల ద్వారా ప్రపంచానికి చాటి చెప్పాడు ఈరోజు రాజ్యాంగ ఫలాలు అందరికీ సమానంగా అందుతున్నాయి దానికి కారణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆయన ఈ దేశానికి చేసిన సేవలు మరువలేనివి ప్రతి ఒక్కరు ఆయన స్మరించుకుంటూ ఆయన వర్ధంతికి ఘన నివాళి రిపోర్టర్ గోపి ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్టీఆర్ జిల్లా

## పదోన్నతి ఇవ్వటం కుదరదని ఇంటర్ మిడియట్ కమిషనర్ పేర్కొనటం బాధాకరం

● ఇంటర్ విద్యను పేద విద్యార్థులకు దూరం చేయవద్దు ● రాష్ట్రంలో దాదాపు 1000(475 ప్రభుత్వ,500 జడ్పీ) ప్రభుత్వ కళాశాలలో నాణ్యమైన ఇంటర్ విద్యను అందుబాటులోకి తీసుకురావాలి. ● కోర్టు తీర్పుకు సరైన పరిష్కారంతో స్కూల్ అసిస్టెంట్లకు జూనియర్ లెక్చరర్ పదోన్నతులు ఇవ్వాలి. ● గతంలో ఏర్పాటు చేసిన కో ఎడ్యుకేషన్ మరియు గర్ల్స్ హైస్కూల్ ప్లస్ లను బలోపేతం చేయాలి. ● ప్రభుత్వానికి నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి.

**విజయవాడ, డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** పేద మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు ఇంటర్మీడియట్ విద్య ను దూరం చేయవద్దని, ప్రభుత్వ కళాశాలలను బలోపేతం చేయడం ద్వారా ఆర్థిక భారం నుండి ఆ కుటుంబాలను రక్షించాలని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కరణం హరికృష్ణ మరియు మాగంటి శ్రీనివాస రావు లు ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇటీవల ఇంటర్మీడియట్ కమిషనర్ ప్రభుత్వ మరియు జడ్పీ స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతులు ఇవ్వటం కుదరదని దీనికి ప్రధాన అడ్డంకి సుప్రీంకోర్టు తీర్పు అని పేర్కొనటంపై విచారం వ్యక్తం చేస్తూ 20 సంవత్సరాలుగా ప్రభుత్వ కళాశాలలను బలోపేతం చేసే చర్యలు ఒక్కటి కూడా లేకపోవడం బాధాకరమన్నారు. 90% జూనియర్ లెక్చరర్ పోస్టులను నేరుగా రిక్రూట్మెంట్ కు అనుమతిస్తూ తీసుకున్న 223 జీవో ప్రకారం 90% జూనియర్ లెక్చరర్ పోస్టులను డైరెక్టర్ రిక్రూట్మెంట్ ద్వారా తీసుకోవాల్సి ఉండగా ఎందుకు డైరెక్టర్ ట్రీట్మెంట్ ద్వారా పోస్టులను భర్తీ చేయట్లేదో ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. అటు డైరెక్ట్ రిక్రూట్మెంట్ లేకుండా ఇటు నాణ్యమైన స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతులు లేకుండా కేవలం కంపాస్ నెట్ అపాయింట్మెంట్ ద్వారా ఉద్యోగంలో వచ్చిన వారికి మాత్రమే జూనియర్ లెక్చరర్ పదోన్నతులు ఇవ్వటంలోని ఆంతర్యం ఏమిటో అర్థం కావట్లేదన్నారు. పై రెండు అంశాలు పరిశీలించిన పిదప ప్రభుత్వానికి పేద ప్రజల పట్ల కానీ ప్రభుత్వ మరియు జిల్లా పరిషత్ స్కూల్ అసిస్టెంట్లు పట్ల గాని ఎలాంటి సానుభూతి లేదని, కేవలం కార్పొరేట్ వ్యాపార సంస్థలకు సహాయకారిగా ఇంటర్మీడియట్ విద్య ఉందని దీనిని ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నట్లుగా భావించాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. గత 25 సంవత్సరాల నుండి ఇంటర్మీడియట్ కళాశాలలో పదోన్నతులు గాని డైరెక్టర్ రిక్రూట్మెంట్ గాని అత్యంత స్వల్పంగా జరిగాయని, ప్రస్తుతం ఈ ఇంటర్మీడియట్ కళాశాలలో రెగ్యులర్ అధ్యాపకులు 10 శాతం మంది కూడా లేరని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే 223 జీవో కు ప్రత్యేకంగా రాజ్యాంగబద్ధంగా ప్రభుత్వ మరియు జిల్లా పరిషత్ స్కూల్ అసిస్టెంట్లకు రావాల్సిన పదోన్నతులు పట్ల అధ్యయనం చేసి తగు పరిష్కారాన్ని ఇవ్వాలన్నారు. తద్వారా ఇంటర్మీడియట్ విద్య పేద, మధ్య తరగతి విద్యార్థులకు అందుబాటులో ఉంటుందన్నారు. తద్వారా గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. గతంలో 293 గర్ల్స్ హైస్కూల్ ప్లస్ లను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, ఈ పాఠశాలలో పీజీటీల కొరత ఉందని పలుమార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన తగు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోలేదని వారు పేర్కొన్నారు. 210 కో ఎడ్యుకేషన్ హైస్కూల్ ప్లస్ లను ఎందుకు కొనసాగించటంలేదో వివరణ ఇవ్వాల్సి ఉందన్నారు. వెంటనే కో ఎడ్యుకేషన్ హైస్కూల్ ప్లస్ మరియు 253 గర్ల్స్ హైస్కూల్ ప్లస్ లను బలోపేతం చేయాలన్నారు.

రెగ్యులర్ ప్రాతిపదికన పదోన్నతులు కల్పించాలని 223 జీవన రద్దుచేసి 470 ప్రభుత్వ కళాశాలలో స్కూల్ అసిస్టెంట్లకు జూనియర్ లెక్చరర్ గా పదోన్నతులు ఇవ్వాలని తద్వారా ప్రభుత్వ విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## జి.కొండూరు గ్రామ టీడీపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ కు ఘన నివాళి



**జి.కొండూరు,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి ని జి.కొండూరు గ్రామ టీడీపీ అధ్యక్ష కార్యదర్శులు పజ్జూరు విజయ్ బడుగు రమేష్ ఆధ్వర్యంలో స్థానిక సినిమా హాల్ సెంటర్లో శనివారం ఘనంగా నిర్వహించా రు.ఈ సందర్భంగా జి.కొండూరు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అట్టడుగు వర్గాలను చైతన్యపరిచి,విప్లవ వీరుడు గా,స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని,అపర మేధావిగా,బహుముఖ ప్రజ్ఞాశాలిగా, రాజ్యాంగ రచయితగా దేశ ప్రజలతో పాటు ప్రపంచ ప్రజల ల్లో దేవుడిగా, నీరాజనాలు అందుకుంటున్న మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. భారతదేశ సార్వభౌమ ధికారాన్ని, రాజ్యాంగ వ్యవస్థను పటిష్టపరిచేలా రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిజమైన సంఘసంస్కర్త అని వెల్లడించారు.భిన్న జాతులు,విభిన్న మతాలు,వేలాది భాషలు గల భారతదేశన్ని ఏకతాటిపై నడిపించేలా రాజ్యాంగ రూపకల్పన చేసిన మహా మేధావి అంబేద్కర్ అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ మాజీ అధ్యక్షుడు పజ్జూరు రవికుమార్, మాజీ సర్పంచ్ చందా చిన నాగయ్య, బేతపూడి ఏసు, పటాపంచల నరసింహారావు, పజ్జూరు సాంబశివరావు, తంగెళ్ళమూడి వీరాస్వామి, మండాది కోటేశ్వరరావు, మిక్కిలి రాజు, కాంతారావు,నగరత్నం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గొప్ప దార్శనికుడు

● రాజ్యాంగ రచనలు ద్వారా అన్ని వర్గాలకు ఆయన చేసిన మేలులు మరువలేనివి.

● ప్రత్తిపాడు వైసీపీ కో-ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు



**కిర్లంపూడి,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి కావడమే కాకుండా, గొప్ప దార్శనికుడని ప్రత్తిపాడు నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను పురస్కరించుకుని మండల కేంద్రమైన కిర్లంపూడి దళిత వాడలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి, కాపుల వీధి ఏనుగు వీధి రామాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలే కాకుండా,దేశంలో అన్ని వర్గాల మేలులు పొందాయాంటే ఆయన రచించిన రాజ్యాంగం చలువే అన్నారు. భావితరాలు ఆయన అడుగుజాడల్లో నడవడమే కాకుండా, ఆయన ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కాపు నాయకులు, బిసి నాయకులు,ఎస్సీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జడ్ పి హై స్కూలు ప్రధాన రహదారి ఆధునీకరణ



**విస్సన్నపేట,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధాన రహదారి ఆధునీకరణ చేస్తున్నట్లు పూర్వ విద్యార్థులు డాక్టర్ ఎన్ టి వెంకటేశ్వరరావు, లయన్ జగ్గవరపు రంగారెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ బిఎస్ జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వరరావు, ధమాలపాటి సాంబశివరావు చర్చలలో పాల్గొన్నారు.

## బాపులపాడు లో జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం



**హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** బాపులపాడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం ఉదయం ఎం పి పి యరగొర్ల నగేష్ అధ్యక్షతన కార్యాలయ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సమావేశంలో పలు తీర్మానాలు ప్రవేశపెట్టారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మహాత్మా జ్యోతీరావు పూలే విగ్రహం ప్రతిష్ఠించుటకు 5 లక్షల రూపాయలు మండల పరిషత్ సాధారణ నిదులనుండి ఖర్చు చేసేందుకు అవసరమైన అనుమతుల కోసం తీర్మానించారు. అలాగే మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉన్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్, జనజీవన్ రామ్ విగ్రహాలకు మెట్లు నిర్మించేందుకు 3 లక్షల రూపాయలు మండల పరిషత్ సాధారణ నిధులనుండి ఖర్చు చేసేందుకు తీర్మానించారు. అలాగే మండలంలోని గ్రామాల్లో పలు సమస్యలపై ఎం పి టి సి లు,సర్పంచులు సమావేశం దృష్టికి తెచ్చారు. మండల పరిషత్ కో- ఆప్షన్ సభ్యులు షేక్ తానీషా విద్యుత్ శాఖ అధికారులు మల్లవల్లి లో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని అదేమని అడిగితే కుంటి సాకులతో కాలం వెళ్ళబుచ్చుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. తనకే ఇలా జరిగితే సామాన్యుల పరిస్తితి ఎంటని ప్రశ్నించారు. సంబంధిత అధికారి సమావేశంలో లేనప్పటికీ హనుమాన్ జంక్షన్ ఏ.ఇ, ఐనాల రుక్మిణీ కళ్యాణి సమాధాన పర్చారు. అలాగే మడిచర్ల గ్రామంలోని విద్యుత్ సమస్యలను సమావేశం దృష్టికి సభ్యులు తెచ్చారు. అలాగే గత కొన్ని సంవత్సరాలుగా మండల పరిషత్ సభ్యులకు నెలవారీ రావాల్సిన పారితోషక%శీ %నిలిచిపోవటంతో అడుక్కోవలసివస్తుందని సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జెడ్ పి టి సి కొమరవల్లి గంగా భవాని,ఎం డి ఓ జోగేశ్వరారావు, ఎం ఆర్. ఓ, బండ్రెడ్డి మురళీ కృష్ణ, పాల్గొన్న ఈ సమావేశంలో. డెప్యూటీ ఎం డి ఓ సంపత్ కుమార్ , ఏ . ఓ, త్రినాథ తిరుమలరావు, ఎం ఇ ఓ – 2 కొమ్మా విజయ్, అగ్రికల్చర్ ఆఫీసర్ బత్తిన రంగనాథ్ బాబు, బాపులపాడు పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ మధు, పశు సంవర్ధల శాఖ ఏ డి, డాక్టర్ ప్రమీల రాణి, ఉపాధి హామీ పథకం ఏ పి ఎం, సేవా అశోక్ కుమార్, డ్రైనేజ్ గుడివాడ సెక్షన్ ఏ ఇ, ఉదయకిరణ్ బి, వెలుగు సి సి అమ్మాజి, వాటర్ వర్క్స్ ఏ ఇ, షకీల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు. ముందుగా డాక్టర్ బి.ఆర్, అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఆయన విగ్రహానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు పూల దండ లు వేసి నివాళులు అర్పించారు.

## కాకినాడ జేసీగా అపూర్వ భరత్ బాధ్యతలు స్వీకరణ



**కాకినాడ, డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్గా జేసీగా అపూర్వ భరత్ శనివారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన ఛాంబర్లో బాధ్యతలు చేపట్టారు. అపూర్వ భరత్ రాక సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆయనకు జిల్లాకు చెందిన పలువురు జిల్లా అధికారులు పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు. ఇంతకుముందు ఆయన చింతూరు ఐటిడిఏ పిఓగా బాధ్యతలు నిర్వహించారు. కాకినాడ జిల్లా జేసీగా పనిచేసిన రాహుల్ మీనా బదిలీపై రాజమహేంద్రవరం నగరపాలక సంస్థకు కమిషనర్గా వెళ్లారు. సుమారు 50 రోజుల తరువాత కాకినాడ జిల్లా జేసీగా అపూర్వ భరత్ బాధ్యతలు చేపట్టారు. అనంతరంపలువురు జిల్లా అధికారులు జేసీని పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ మనీషా, డిఆర్ఓ జె వెంకట్రావు, కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లిబాబు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఆర్ఎస్ఎస్ సత్యనారాయణ రాజు, జిల్లా మేనేజర్ డి దేవుల నాయక్, కాకినాడ జిల్లా దేవాదాయ శాఖ అధికారి కే నాగేశ్వరరావు, దేవదాయ శాఖ తనిఖీదారుడు వి ఫణీంద్ర కుమార్, కాకినాడ అర్బన్ తహశీల్దార్ వీ జితేంద్ర, కలెక్టర్ కార్యాలయ ముఖ్య విభాగ అధిపతులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం



**తిరువూరు,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** తిరువూరు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బోసు బొమ్మ సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన కూటమి నాయకులు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏపీ ఆర్గానిక్ ప్రోడక్ట్ సర్టిఫికేషన్ వెరిఫికేషన్ చైర్మన్ శ్రావ ల దేవా దత్తు ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశంలో ఉన్న ఆర్థిక అసమానతలు తొలగించాలని పరిణితి అనుభవంతో ఆలోచన కలిగిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి ఒక సుస్థిరమైన రాజ్యాంగ అందించాలని ప్రపంచ దేశాలన్నీ తిరిగి ఆయా దేశాల రాజ్యాంగా విశ్లేషించి భారతదేశంలో ఉన్న ప్రాంతీయ దేశీయ విధానాలకు వీరందరికీ ఏ విధమైన రాజ్యాంగం రచించాలో భారతదేశం ఏ విధంగా ముందుకు ఎలా తీసుకువెళ్లాలో అని ఆలోచన చేసి ఎంత గొప్ప రాజ్యాంగాన్ని అందించిన వ్యక్తి అంబేద్కర్ గారు ఈరోజు ఎస్సీలుగా ఉండి రాజ్యాంగంలో రిజర్వేషన్ ఫలాలను అనుభవిస్తున్నామంటే ఒక దళితుడిగా నేను ఎంతో గర్వపడుతున్నాను ఆయన రాసిన రాజ్యాంగం ఒక ప్రతిష్టమైన రాజ్యాంగం దేశంలో ఉన్న వారందరికీ కుల మత భేదాలు లేకుండా భారతదేశ ప్రజలందరికీ రాజ్యాంగ ఫలాలు అనుభవిస్తున్నాము ఆయన స్ఫూర్తిని నింపుకొని భారత రాజ్యాంగం నిబంధన ప్రకారం ప్రజలందరూ నడుచుకోవాలని ఆయన వ్యాఖ్యానించారు

## అక్షరం అనే ఆయుధం పట్టిన యోధుడు అంబేద్కర్



**తిరువూరు,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** తిరువూరు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి ఆయన మన మధ్య లేకపోయినా ఈ దేశానికి అందించిన రాజ్యాంగం రచనలో ప్రతి అక్షరములో ఆయన జీవించే ఉన్నాడు భారతావనికి అతి బలమైన ప్రతిష్టమైన మార్పు లేనిది మార్చలేనిది రాజ్యాంగం అందించి ప్రపంచ దేశాలలో భారతదేశ కీర్తిని రాజ్యాంగ రచనల ద్వారా ప్రపంచానికి చాటి చెప్పాడు ఈరోజు రాజ్యాంగ ఫలాలు అందరికీ సమానంగా అందుతున్నాయి దానికి కారణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాల్యంలో కుల వివక్షతకు ఎదుర్కొని చదువు ఒక్కటే ఈ సమాజాన్ని మార్చగలదు అందరికీ సమాన హక్కులు ఇవ్వగలనే ఆసక్తితో తను నమ్మిన సిద్ధాంతాన్ని కట్టుబడి ప్రపంచ దేశాలలో చదివి ఉన్నత విద్య అభ్యసించి భారత రాజ్యాంగ రచన నిర్మాణ సారథం వహించి ముందుకు సాగాడు ఆయన ఈ దేశానికి చేసిన సేవలు మరువలేనివి ప్రతి ఒక్కరు ఆయన స్మరించుకుంటూ ఆయన వర్ధంతి నివాళ మున్సిపల్ కమిషనర్ మనోజ

## వేమవరంలో పిఎసిఎస్ నూతన భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే ఆనందరావు



**అమలాపురం,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** అమలాపురం రూరల్ మండలం వేమవరం గ్రామంలో నూతనంగా నిర్మించిన పీ ఏ సీ ఎస్ భవనాన్ని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు,డిసిఎంఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి,ఎం పి పి కుడుపూడి భాగ్యలక్ష్మి, వేమవరం సొసైటీ ప్రెసిడెంట్ బద్రి సాయిబాబు, జెడ్పీటీసీ పందిరి శ్రీహరి,అమలాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ అధికారి జయ వెంకటలక్ష్మి , ఆర్డిఎస్ ప్రసాద్, కల్వకోలను తాతాజీ, నల్లా శ్రీధర్, మట్ట మహాలక్ష్మి ప్రభాకర్, సుధా చిన్న, నాగమానస, లింగోలు పండు, గోపి తదితరులు పాల్గొన్నారు.స్థల దాత దివంగత ఇళ్ల ధర్మ రాజు ( ఎంపిపి భాగ్యలక్ష్మి )కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

## అప్పనవీడు హైస్కూల్లో వాటర్ ప్లాంట్ దాత మొవ్వా రమేష్,రంగలక్ష్మీ దంపతులు



**హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** స్థానిక ఏలూరు రోడ్ లోని అప్పనవీడు జిల్లాపరిషత్ హైస్కూల్లో మెగా పేరెంట్స్ మీట్ సందర్భంగా పూర్వ విద్యార్థి మొవ్వా రమేష్ రంగలక్ష్మీ దంపతులు రెండు లక్షల రూపాయల విరాళంతో నిర్మించిన ఆర్,వో, వాటర్ ప్లాంట్ ప్రారంభించారు. అనంతరం గత సంవత్సరం 10వ తరగతిలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానములు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు అందించారు. ప్రథమస్థానంలో నిలిచిన వారికి 15000, రెండవ స్థానంలో నిలిచిన వారికి 10,000, మూడవ స్థానం లో నిలిచిన వారికి 5,000,మొత్తం 30,000 వేల రూపాయలు మొవ్వా రమేష్ రంగలక్ష్మి దంపతులు విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా వారి దాతృత్వాన్ని హైస్కూల్ అభివృద్ధి కమిటీ చైర్మన్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మారుబోయిన కోటేశ్వరరావు, ప్రధానోపాధ్యాయిని పుష్పావతి,పేరెంట్స్ కమిటీ సభ్యులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు దాతలను అభినందించారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188